ప్రజాశక్తి

శనివారం 26 జులై 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

సిఆర్‌డిఎకు యుజిడి పనులు

అంచనా వ్యయం భారీగా పెంపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



యుజిడి పనులు (ఫైల్)

గుంటూరు కార్పొరేషన్ పరిధిలో ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూగర్భ డ్రెయినేజి నిర్మాణ పథకం (యుజిడి) పునర్ నిర్మాణ పనులను సిఆర్‌డిఎకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన ఈ పనులు 2019లో వైసిపి అధికారంలోకి రాగానే నిలిపివేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో గత ప్రభుత్వం ఈ పనులన్నీ నిలిపివేయగా డ్రెయినేజి వ్యవస్థ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతేడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పనులను పునరుద్ధరణకు ప్రయత్నించినా నిధుల కొరతతో పనులు చేపట్టలేదు. దీనిపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పలుమార్లు సమీక్షించి సిఎం చంద్రబాబుతో చర్చించారు. దీంతో ఈ పనుల పూర్తి చేసే బాధ్యతను సిఆర్‌డిఎకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి తాజా డిపిఆర్‌ను కూడా సిద్ధం చేసినట్టు తెలిసింది.

2016లో రూ.930 కోట్ల అంచనాలతో భూగర్భ డ్రెయినేజి పనులు చేపట్టగా ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.540 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.310 కోట్లు, కార్పొరేషన్ వాటా రూ.80 కోట్లుగా నిర్ణయించారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులతో పనులు 50 శాతం వరకు పూర్తి చేశారు. 2019లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఇంకా తన వాటా విడుదల చేయలేదు. అనంతరం ప్రభుత్వం మారడంతో రివర్సు టెండరింగ్ పేరుతో వైసిపి ప్రభుత్వం ఈ పనులను పూర్తిగా నిలిపివేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ ఈ పథకం పూర్తి చేయడంపై అధికారులు సమాచారం సేకరించారు. తక్షణం ప్రభుత్వం రూ.300 కోట్లను విడుదల చేస్తే పనులు పూర్తి చేయవచ్చునని తొలుత అంచనా వేసినా తాజాగా దాదాపు ఐదున్నరేళ్ల క్రితం పనులు నిలిపివేసినందున గతంలో చేపట్టిన పనులు నాణ్యత ఎలా ఉంది? అవి ఏ స్థాయిలో ఉన్నాయి? ఎంత వరకు ఉపయోగపడతాయి? కొత్తగా చేపట్టాల్సిన పనులపై ప్రభుత్వం నివేదిక కోరింది. మొత్తంగా ఈ ప్రాజెక్టును పునర్‌నిర్మాణం చేయాల్సి ఉన్నందున కొత్తగా డిపిఆర్ రూపొందించారు. ఈ నివేదిక ప్రకారం పెండింగ్‌లో ఉన్న 50 శాతం పనులు పూర్తిచేయడంతో పాటు ఇప్పటికే పనులు పూర్తయిన ప్రాంతాల్లో డ్రైనేజి కనెక్షన్లు ఇంటింటికి ఇవ్వడం ద్వారా ప్రాథమికంగా ఒక ట్రయల్‌రన్ నిర్వహించి ఏమైనా లీకేజీలుంటే ఆయా ప్రాంతాల్లో సంబంధిత మరమ్మతులు చేయాలని కూడా నివేదించారు. పెండింగ్‌లో ఉన్న 50 శాతం పనులు పూర్తి చేయడానికి మరో రూ.900 కోట్లు అదనంగా ఖర్చవుతాయని అంచనా వేశారు. మొత్తంగా ఈ ప్రాజెక్టు వ్యయం 50 శాతం అదనంగా ఖర్చయ్యే పరిస్థితి కన్పిస్తోంది. గతంలో నిర్ధారించిన రూ.930 కోట్లకు గాను 50 శాతం పెండింగ్ పనుల పూర్తికి తొలి విడత రూ.540 కోట్లు ఖర్చుచేయగా మిగతా 50 శాతం పనులు పూర్తి చేయడానికి రూ.900 కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిఆర్‌డిఎ నిధులు కేటాయించినా పనులు ఎవరు చేపడతారనే అంశంపై అధికారులకు స్పష్టత లేదు. మళ్లీ టెండర్లు పిలవాల్సి ఉంది. తాజా నివేదికను ప్రభుత్వం పరిశీలించి ఈ పనులను సిఆర్‌డిఎకు అప్పగించిన తరువాత టెండర్లు పిలుస్తారని అధికార వర్గాలు తెలిపాయి.



రైతుతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న పాశం రామారావు

పొగాకంతా కొనకుంటే ఉద్యమం : సిపిఎం

నాణ్యత పేరుతో ధర ఇవ్వకపోగా కొనకుండా తిప్పిపంపుతున్నారని రైతుల ఆవేదన

ప్రజాశక్తి - పెదకాకాని

పొగాకు కొనుగోలు కేంద్రాలు పెంచి, రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని, లేకుంటే ఉద్యమిస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. పెదకాకానిలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. పొగాకు అమ్ముకోవడానికి వచ్చిన ప్రత్తిపాడు మండలం పాతమల్లాయి పాలెం, తిక్కిరెడ్డిపాలెం, మేడావారిపాలెం, వంగిపురం, తిమ్మాపురం, ప్రత్తిపాడు రైతులు, బయ్యర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను సిపిఎం నాయకుల వద్ద వెళ్లబోసుకున్నారు. నానా తంటాలు పడి సాగు చేసిన పొగాకును మద్దతు ధర కల్పించపోగా నాణ్యతా ప్రమాణాల పేరుతో వెనక్కు పంపుతున్నారని అన్నారు. ఆకు కోసిన అనంతరం మూణ్ణెల్లపాటు జాగ్రత్తగా కాపాడుకుని కొనుగోలు కేంద్రానికి తెస్తే సరైన ధర ఇవ్వడం లేదని, నాశిరకంగా ఉందనే పేరుతో 3వ గ్రేడ్ క్రింద కొనడం అన్యాయమని అన్నారు. ఇప్పుడు అదికూడా చెప్పడం లేదని అన్నారు. ఎకరాలకు రూ.లక్షన్నర ఖర్చు చేసి సాగు చేసిన పొగాకు క్వింటాళ్‌కు రూ.6 వేలు కూడా రావడం లేదన్నారు. నాణ్యమైన పొగాకుకు క్వింటాళ్‌కు రూ.12 వేలు, రెండం రకం రూ.9 వేలు, మూడవ రకం రూ.6 వేలకు కొనాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే 10 శాతం పొగాకుకు కూడా రూ.12వేల ధర రావడం లేదని, ▶ 2లో

3న కెవిపిఎస్ జిల్లా మహాసభ

- 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు - సామాజిక న్యాయం' అంశంపై సదస్సు
- హాజరుకానున్న డిఎస్‌ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్యామల ఆనందకుమార్

ప్రజాశక్తి - మంగళగిరి



విలేకర్లతో మాట్లాడుతున్న ఆంద్ర మాల్యాద్రి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు హిందూ ముస్లిముల మధ్య ఘర్షణలు పెట్టేలా ఉందని, చరిత్రలో లేని దానిని ఉన్నట్టుగా తీసిన ఈ సినిమాను రద్దు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. కూటమి పాలనలో దళితులపై, ముస్లిములపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మంగళగిరికి శుక్రవారం వచ్చిన ఆయన స్థానిక కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ బిజెపి పాలన సాగుతోందని, ముస్లిములు, దళితులు, గిరిజనులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. అదే ధోరణి ఆంధ్రప్రదేశ్‌లోనూ కనిపిస్తోందని చెప్పారు. నూతన విద్యావిధానం అమలు వల్ల ప్రకాశం జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలల మూతపడ్డాయని, వీటిల్లో 13 పాఠశాలలు దళిత ప్రాంతాలకు చెందినవేనని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను దెబ్బతీసి కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ఉపయోగపడేలా ఉన్న ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్‌లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వచ్చేనెల 3వ లేదీన కెవిపిఎస్ గుంటూరు జిల్లా 6వ మహాసభ మంగళగిరిలో జరుగుతున్న సందర్భంగా కేంద్ర ▶ 2లో

మరో నాలుగు రోజులు వర్షాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటడంతో శుక్రవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో వర్షాలు నాలుగు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వర్షాలు కొనసాగుతుండంతో సేద్యానికి ఆటంకంగా మారింది. వాయుగుండం తీరం దాటిన తరువాత పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నిజాంపట్నం హార్బర్‌లో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసారు. మత్స్యకారుల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఒక మోస్తరుగా వర్షాలు కురవగా శుక్రవారం సాయంత్రం నుంచి వర్షాలు ఉధృత రూపం దాలుస్తున్నాయి. అమరావతి, పెదకూరపాడు, బెల్లంకొండ, మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని, తాడికొండ, తుళ్లూరు, గుంటూరు, సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది.

రెండు రోజుల్లో గేట్లు ఎత్తే అవకాశం

ప్రజాశక్తి - విజయపురిసౌత్



నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సాగర్‌కు 121400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో రిజర్వాయర్ నీటిమట్టం వేగంగా పెరుగుతూ నిండుకుండను తలపిస్తోంది. ఈ క్రమంలో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం గేట్లు ఎత్తేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 కాగా శుక్రవారం సాయంత్రానికి 579 అడుగులు వద్ద ఉంది. ఇది 280.1200 టీఎంసీల సమానం. కుడి కాల్వ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 3972 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ఎఎంఆర్‌పి ద్వారా 1800 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి ఎటువంటి విద్యుత్ ఉత్పత్తి జరగటం లేదు. ప్రస్తుతం సాగర్ రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లోగా 121400 క్యూసెక్కులు వస్తుండడంతో 6283 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

పెంచిన తండ్రిని చంపినందుకు జీవితఖైదు

దాడి కేసులో మరో పదేళ్ల జైలు, జరిమానా

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పెంచిన తండ్రిని హత్య చేసిన కేసులో ఒకరికి జీవిత ఖైదు, పెంచిన తల్లిపై దాడి చేసినందుకు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ గురజాల పదో అదనపు కోర్టు జడ్జి శరత్‌బాబు శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన మచ్చు యోహాను (71)కు పిల్లలు లేకపోవడంతో అతని తమ్ముడు కుమారుడైన అంబేద్కర్‌ను చిన్నప్పటి నుండి పెంచుకుంటూ పెళ్లి సైతం ▶ 2లో



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

పకడ్బందీగా మాదకద్రవ్యాల నివారణ చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన, ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించటానికి పోలీస్ శాఖకు ఇతర ప్రభుత్వ శాఖలు సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహతో కలిసి జిల్లా స్థాయి మాదకద్రవ్యాల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసలైన వారికి ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ప్రత్యేకంగా రిహాబిలిటేషన్ సెంటరు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలన్నారు. కళాశాలలు, యూనివర్శిటీల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, ఆయా వివరాలను స్థానిక పోలీసు స్టేషన్‌లో, ఎంఈఓకు అందించాలన్నారు. విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియచేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగానికి అవకాశం ఉన్న శివారు ప్రాంతాల్లో నిరుపయోగంగా శిథిలమైన భవనాలను తొలగించేందుకు మున్సిపల్, పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లోను సంబంధిత అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ నెల నుంచి మాదక ద్రవ్యాలకు సంబంధించి 15 కేసులు నమోదు చేసి 42 మందిని అరెస్ట్ చేశామని, ఐదు వాహనాలు సీజ్ చేశామన్నారు. అదే విధంగా మళ్లీ మళ్లీ నేరం చేస్తున్న వారిని 96 మందిని గుర్తించామని, నలుగురుపై పీడీ యాక్ట్ క్రింద, 15 మందిపై పీటిటి ఎన్‌డీపీఎస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేశామన్నారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం ద్వారా విద్యాసంస్థలు ఉన్న 108 ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, విద్యాసంస్థలకు 100 యార్డుల దూరంలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు, వినియోగంపై సిఓటిపి యాక్ట్ ద్వారా 45 కేసులు నమోదు చేసి అపరాధ రుసుం విధించటం జరిగిందన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగానికి అవకాశం ఉన్న 35 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలీస్‌శాఖ ద్వారా నిరంతరం నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. మత్తు వచ్చే మందులు డాక్టరు సిఫార్సులు లేకుండా మందుల షాపుల్లో విక్రయాలు జరగకుండా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఖాజావలి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహతో కలసి జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాల మూలకారణాలు తెలుసుకొని పరిష్కరించేందుకు కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ రూపొందించిన ఐ-ఆర్ఏడీ యాప్‌లో రవాణా, పోలీస్, రహదారులు, వైద్యారోగ్యశాఖ అధికారులు ప్రమాదాల వివరాలను, తనిఖీ నివేదికలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. దీనిని విశ్లేషించి రహదారులపై ఉన్న బ్లాక్‌స్పాట్‌లను గుర్తించటంతోపాటు ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. రహదారులపై స్పీడ్ బ్రేకర్లు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్కూల్, హాస్పిటల్ జోన్స్, బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై ఖాజా టోల్ గేట్, కొలనుకొండ వద్ద వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు తూర్పునియోజకవర్గం పరిధిలోని సిగ్నల్ లైట్ల వద్ద జీబ్రాలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. మూడు వంతెనల వద్ద, కంకరగుంట ఆర్ యూ బీ వద్ద వర్షం నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని ప్రధాన రహదారులపై వాహనల పార్కింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ, పంచాయితీరాజ్ రహదారులపై ఉన్న 52 బ్లాక్ స్పాట్ లపై జాయింట్ కమిటీ తనిఖీలో అందించిన సూచన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఖాజావలి, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీనివాసమూర్తి, ఉపరవాణా కమిషనర్ సీతారామిరెడ్డి, జాతీయ రహదారుల పీడీ పార్వతీశం పాల్గొన్నారు.

18న ఎన్‌టిఆర్ స్టేడియం ఎన్నికలు

నగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
ట్రాఫిక్ ఇబ్బందులను తొలగిస్తాం
మేయర్ కోవెలమూడి రవీంద్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరాన్ని రానున్న అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సుందర, స్వచ్ఛ నగరంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల సంయుక్త భాగస్వామ్యంతో తీర్చిదిద్దుతామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయన్నారు. ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికలు, మిషన్ గ్రీన్ గుంటూరు, రోడ్ల విస్తరణ, ఆక్రమణల తొలగింపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయ నిషేధం, వ్యర్థాల విభజన తదితర అంశాలపై త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2 వేల మందికి పైగా సభ్యులు ఉన్న ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియం పాలకవర్గం లేకుండా దశాబ్ద కాలం గడిచిందని, పాలకవర్గం ఎన్నికకు ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో భాగంగా ఈనెల 29న ఎలక్షన్ నోటీసుని ప్రకటిస్తామన్నారు. ఆగస్ట్ 18న ఎన్నిక జరుగుతుందని, ఓటర్లు అందరూ ఓటింగ్‌లో పాల్గొని సమర్ధవంతమైన పాలక వర్గాన్ని ఎన్నుకోవాలన్నారు. నల్లపాడులోని ఇరిగేషన్ స్థలం జిఎంసికి కేటాయించాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరగా ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఈ స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో వాకింగ్ ట్రాక్, పార్క్, పిల్లల ఆటల కేంద్రం, ఫుడ్ కోర్ట్ లను ఏర్పాటు చేస్తామన్నారు. శంకర్ విలాస్ ఆర్‌ఓబి పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర మంత్రి సూచనల మేరకు పనుల వలన నగరంలో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ రోడ్ల అభివృద్ధి, ఆక్రమణల తొలగింపు చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే నల్లచెరువు రోడ్లో ఆక్రమణల తొలగింపు జరుగుతుందని, త్వరలో లక్ష్మీపురంరోడ్డు, జిటి రోడ్ కూడా చేపడతామని పేర్కొన్నారు. నగరంలో ఉన్న ప్రతి ప్రకటనల హోర్డింగ్ ఫీజులు చెల్లించాలని, అనధికార హోర్డింగ్‌లను తొలగిస్తామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ ఈ సీజన్‌లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రతిబింబించేలా ప్రజలు, విద్యార్థులు, స్టేక్ హోల్డర్స్ లోగో తయారు చేసి, ఆగస్ట్ 15నాటికి సాఫ్ట్ కాపి అందిస్తే, వాటిలో ఉత్తమ డిజైన్‌కు నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తా మన్నారు. ఆగస్ట్ 1 నుండి ప్రతి ఇళ్లు కమర్షియల్ సంస్థలు తప్పనిసరిగా వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి మాత్రమే ఇవ్వాలని, లేకుంటే ప్రజారోగ్య కార్మికులు తీసుకోరని తెలిపారు. వారం రోజులపాటు వ్యర్థాల విభజనపై ప్రజలకు కార్మికులు, కార్యదర్శుల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే ఆగస్ట్ 1వతేదీ నుండే నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధం అమలు చేస్తున్నామన్నారు. అక్టోబర్ 2 నాటికి నగరం ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా నిలిచేలా కషి చేస్తామన్నారు. అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పునర్విభజన జీవోను స్వాగతిస్తున్నాం : కాంగ్రెస్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

నాయకులు, ప్రజలు, ప్రజా సంఘాలు, ఉద్యోగులు, వ్యాపారులు ఒక్క తాటిపై నిలిస్తే తెనాలి జిల్లాగా రూపాంతరం చెందడం తథ్యమని కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ చందు సాంబశివుడు అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాల మండలాలు పునర్విభజన చేయాలంటూ ప్రభుత్వం జారీచేసిన జీవోను స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. తెనాలిని జిల్లా చెయ్యాలని కోరుతూ పలు ప్రజాసంఘాలు, విద్యార్థి నేతలతో కలిసి తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించినట్లు గుర్తు చేశారు. తెనాలి కళలకు కాణాచి అన్నారు. నాటకరంగం, కళారంగం, సాహిత్యం, సినీతారలకు పుట్టినిల్లు తెనాలి అన్నారు. పుత్తడి, వెండి ఆభరణాలు తయారీలో తెనాలి ఖ్యాతి ఖండఖండాలు వ్యాపించిందన్నారు. సస్యశ్యామలమైన పంటలు, ప్రకృతి రమణీయమైన మూడు పంట కాల్వలు, తెనాలికి ప్రత్యేక ఆభరణమన్నారు. కృష్ణ వెస్ట్రన్ డెల్టా పరిధిలో అనేక పంట కాల్వలకు సాగునీరు జలాలను అందిస్తున్న నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయం తెనాలిలో ఉండటం గొప్ప విషయమన్నారు. విద్య, వైద్య రంగంలో నిష్ణాతులున్నారని తెలిపారు. తెనాలిని జిల్లా చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

'అమ్మ పేరుతో ఒక మొక్క'కార్యక్రమం

ప్రజాశక్తి - వినుకొండ

సిద్ధార్థ నగర్ లోని రాధా డిగ్రీ కాలేజీలో నెహ్రూ యువ కేంద్రం గుంటూరు వారి సహకారంతో నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ సెక్రటరీ యన్. భగవాన్‌దాస్ ఆధ్వర్యంలో "ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరుతో ఒక మొక్క) కార్యక్రమం ఏర్పాటు చేశారు. భగవాన్ దాస్ మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి. దేశ సమగ్రతను, దేశాభివద్ధి, ఆచారవ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలు,అన్ని మతాలను గౌరవించాలని అందరూ సహోదరులుగా జీవించాలని ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి కాపాడాలని ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిధిగా రాధా డిగ్రీ కాలేజీ డైరెక్టర్ కె.వి.కృష్ణమూర్తి హాజరై మాట్లా డారు. అనంతరం రాధా డిగ్రీ కాలేజీ ఆవరణంలో విద్యా ర్థులు వేప, అశోక, మందారం. గన్నేరు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ కె.హరీష్‌కుమార్, జి.కమల రామ్, బి. రవికుమార్, డి. శివప్రణీంద్ర, కే. శ్రీలక్ష్మి, కే యల్. సావిత్రి, కోటేశ్వరరావు, అచ్చేయ్య, అపరంజి, ఎస్.వెంకటేశ్వర రావు, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన

ప్రజాశక్తి - క్రోసూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం డిపార్టుమెంటు ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ వారి అధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రోసూరులో ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు బాపతు అంజి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి కల అభ్యర్థుల నుంచి ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రోసూరులో దర ఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పెదకూరపాడు నియో జకవర్గ పరిసర ప్రాంత యువత 10 పైన చదువు కున్న 15-45 సంవత్సరాలు వయసు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. మరిన్ని వివరాలకు బాపతు అంజిరెడ్డి - 7779858789 నెంబరును సంప్రదించాలని తెలిపారు.


అంబేద్కర్ చేతిలో హత్యకు గురైన మచ్చు యోహాను (ఫైల్)

పెంచిన తండ్రిని చంపినందుకు జీవితఖైదు

(మొదటి పేజీ తరువాయి)

చేశాడు. అయితే చోరీలు, ఇతర చెడు పనులకు అలవాటు పడిన అంబేద్కర్ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఈ క్రమంలో అంబేద్కర్ మరో సోదరునికి యోహాను దగ్గరవుతుండడంతో ఆస్తి మొత్తాన్ని అతనికి రాసిస్తాడేమోనని యోహానుపై అంబేద్కర్ కక్ష పెంచుకున్నాడు. యోహానును హతమారిస్తే ఆస్తి తనదవుతుందని భావించి హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. గతేడాది ఫిబ్రవరి 21న పిడుగురాళ్ల పట్టణంలోని గాంధీ నగర్ రెండోలైన్‌లో ఉండే యోహానుపై కత్తితో దాడి చేసి హతమార్చాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన యోహాను భార్య చిట్టెమ్మపైనా దాడిచేసి పరారయ్యాడు. ఈ కేసులో నిందితుణ్ణి అప్పటి పట్టణ సిఐగా ఉన్న వీరాంజనేయులు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ప్రస్తుత గురజాల డీఎస్పీగా జగదీష్, పట్టణ సిఐ వెంకటరావు కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను కోర్టుకు అందించారు. ప్రాసిక్యూషన్ తరుపున కె.సూర్యరాజు వాదించారు. నేరం రుజువు కావడంతో జైలుశిక్షతోపాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

పొగాకంతా కొనకుంటే ఉద్యమం : సిపిఎం

(మొదటి పేజీ తరువాయి)

60 శాతం పంటకు రూ.6 వేలు ఇస్తుండగా 30 శాతం పొగాకును వెనక్కు తిప్పిపంపుతున్నారని వివరించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ రైతుల పరిస్థితిని ఆసరా చేసుకుని ప్రైవేటు వ్యాపారస్తులు రూ.2వేలు, 3 వేలకు కొంటున్నారని తెలిపారు. అధిక వర్షాల వల్ల పంటలను కాపాడుకోవడం కష్టంగా ఉందని చెప్పారు. పొగాకు మొత్తాన్ని కొంటామని రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ప్రకటించడం మినహా ఆచరణలో మాత్రం అలా లేదని విమర్శించారు. ఇప్పటి వరకు జిల్లాలో 40శాతం కూడా పొగాకు కొనుగోలు చేయలేదన్నారు. దీనిపై జిల్లా అధికారులను ఫోన్‌లో సంప్రదించగా ప్రభుత్వ నిబంధనలు అమలు చేస్తున్నామని, నాణ్యతలేని పొగాకును కొనగోలు చేయలేమని వారు చెబుతున్నట్లు రామారావు తెలిపారు. రైతుల పరిస్థితిని ప్రభుత్వం గుర్తించాలని కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతుల వద్ద ఉన్న నిల్వ మొత్తాన్ని కొనాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ప్రత్తిపాడుకు చెందిన రైతులు బాదినేడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను 14 బేళ్లను తెస్తే రెండు బేళ్లను తిరస్కరించారని, ఇక్కడ వస్తున్న ధరతో కూలి ఖర్చులకు కూడా సరిపోవని వాపోయారు. దారం వీరారావు మాట్లాడుతూ 17 బేళ్లు తెస్తే నాసిరకమంటూ తిప్పిపంపుతున్నారని, ఇక్కడే తాలబెట్టి వెళ్లాలని ఉందని ఆవేదనకు గురయ్యారు. పరిశీలనలో సిపిఎం నాయకులు ఎన్.శివాజీ, ఎన్.నీలాంబరం, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

3న కెవిపిఎస్ జిల్లా మహాసభ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వాలు - సామాజిక న్యాయం' అంశంపై సదస్సు నిర్వహిస్తామని, దళిత్ సోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్యామల ఆనందకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో కెవిపిఎస్ మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, నాయకులు జె.నవీన్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఇ క్లస్టర్ల ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా పరిశ్రమలు ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు సింగిల్ డెస్క్ విధానంలో నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా పరిశ్రమల శాఖల అధికారులు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్న గోల్డ్, హ్యాండ్లూమ్ క్లస్టర్ పనులు వేగవంతం చేయాలని, గుంటూరు రూరల్‌లో ప్లాస్టిక్ క్లస్టర్, తాడికొండలో మాడ్యులర్ కిచెన్ ప్రొడక్ట్ క్లస్టర్, దుగ్గిరాలలో టర్మరిక్ క్లస్టర్, గుంటూరు నగరంలో, తెనాలిలో సిల్వర్, ప్రింటింగ్ క్లస్టర్ల ప్రతిపాదనలను వెంటనే పూర్తి చేయాలన్నారు.సీఆర్డీఏ పరిధిలో పరిశ్రమల ఏర్పాటుకు అందిన దరఖాస్తులలో ఏపీ క్యాపిటల్ సిటీ జోన్‌కు నోటిఫై చేసిన సర్వే నెంబర్లను పరిశీలించి అనుమతులకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక ప్రోత్సాహకాలకు సంబంధించి తిరస్కరణకు గురైన క్లెయిమ్‌లకు సంబంధించిన పరిశ్రమల యాజమాన్యాలతో ప్రత్యేకంగా మరోసారి మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ లకు వివిధ ప్రోత్సాహకాలకు సంబంధించి 10 క్లెయిమ్ లకు రూ.99,07,991 మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ ఖాజావలి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఎ.జయలక్ష్మి, ఉపసంచాలకులు మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.



టైం స్కేల్ వర్తింప జేయాలని వినతి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పని చేస్తున్న ఉద్యోగులకు టైం స్కేలు వర్తింప జేయాలని కోరుతూ పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌ను కలిసి శుక్ర వారం వినతిపత్రం సమర్పించారు. ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లా యిస్ అండ్ వర్కర్స్ యూనియన్ దినసరి వేతన ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. రిట్‌పిటిషన్ నెం బర్ 3701/2023 హై కోర్టు ఉత్తర్వుల ప్రకారం టైం స్కేల్ వర్తింప జేయా లన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి సిహెచ్.గోపాలకృష్ణ, అధ్య క్షులు కే. వెంకటేశ్వర్లు, విష్ణు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి -మేడికొండూరు

ద్విచక్ర వాహ నాన్ని వెనుకగా వస్తున్న కారు బలం గా కొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయ పడిన సంఘటన మండలంలోని కొర్రపాడు ప్రధాన సెంటర్లో శుక్రవారం జరిగింది. తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ రజాక్ సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మేన్‌గా పనిచేస్తు న్నాడు జిడిఎస్‌లో ఉత్తరాల బ్యాగును తీసు కుని కొమెరపూడి బయ లుదేరాడు. మేడికొండూ రు వైపు నుండి సత్తెన పల్లి వెళుతున్న కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తున్న పోస్ట్‌మాన్ అబ్దుల్ రాజక్ రోడ్డు పక్కన పడిపోయాడు. వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

సజావుగా యోగా పరీక్షలు

ప్రజాశక్తి- ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో ఎమ్మెస్సీ యోగా ద్వితీయ సంవత్సరానికి సంబం ధించిన నాలుగవ సెమి స్టర్ పరీక్షలు యూనివ ర్సిటీలో సజావుగా సాగు తున్నాయని యూనివర్సిటీ పీజీ ఎగ్జామ్స్ కోఆర్డినేటర్ ఆచార్య మన్నవ సుబ్బా రావు తెలిపారు. ఆయన పరీక్షా కేంద్రాన్ని సంద ర్శించి విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలించి, పరీ క్షలు జరుగుతున్న తీరు తెన్నులను పర్యవేక్షిం చారు. శుక్రవారం జరిగిన నాలుగవ సెమిస్టర్ పరీక్ష లకు 22 మంది విద్యా ర్థులు హాజరయ్యారని తెలిపారు.

రాజధానిలో గంజాయి కలకలం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో గంజాయి కల కలం రేపుతోంది. మండలంలోని ఐనవోలు టిడ్కో గహాలలో గంజాయి సేవిస్తున్న నలు గురు వ్యక్తులను పోలీసులు గురువారం అర్ధ రాత్రి అదుపులోకి తీసుకున్నారు. కొద్దిపాటి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఐన వోలులోని టిడ్కో గృహాలలో కొన్నింటిని కొంత మంది అద్దెకు తీసుకుని గంజాయి సేవిస్తు న్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిం ది. గంజాయి ఎక్కడ నుంచి రాజధానికి సర ఫరా అవుతుందో తెలుసుకునేందుకు పోలీసు లు విచారణ చేస్తున్నారు. రాజధాని నిర్మాణ పనులకు బీహార్, జార్ఖండ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో తుళ్లూరు ప్రాంతానికి వచ్చా రు. వారిలో కొంత మందికి గంజాయి, గుట్కా, మద్యం సేవించే అలవాటు ఉంటుందని, వారికి గంజాయిని ఎవరు అందిస్తున్నారనే దానిపై లోతుగా విచారణ చేస్తున్నా మని సిఐ కె శ్రీని వాస రావు చెప్పారు. గంజాయి సేవించినా, విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. గంజాయి విక్ర యాలపై సమాచారం తెలిపిన వారి వివరా లను గోప్యంగా ఉంచుతామన్నారు.



లభ్యమైన గంజాయి

రవికిరణ్ కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తెనాలి

గత ప్రభుత్వ హయాంలో దారుణ హత్య కు గురైన నూతక్కి రవికిరణ్ కుటుం బాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు చెప్పారు. వేమూరు నియోజక వర్గంలోని అమృతలూరు మండలం మూల్పూరు గ్రామానికి చెందిన రవికిరణ్ దాదాపు మూడేళ్ల కిందట తెనాలిలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు సుద్ధపల్లి నాగరాజు ఆధ్వర్యంలో రవికిరణ్ తల్లిదండ్రులకు రూ.లక్ష ఎమ్మెల్యే అందజేశారు. ఆనందబాబు మాట్లాడుతూ రవికిరణ్ హత్యకు గురైనట్లు అప్పట్లో పోలీ సులు నిర్ధారించినా మృతదేహాన్ని కూడా అప్ప గించలేకపోయారన్నారు. నాగరాజు మాట్లా డుతూ రవికరణ్ తల్లిదండ్రులు వృద్ధులనీ, ఆ కుటుంబాన్ని ఆదుకోవలసిన బాధ్యత ఉంద న్నారు. కూచిపూడి మోహన్, కొండమూది బోస్, కొలకలూరి కిరణ్, కొక్కిలిగడ్డ సునీల్, ఆనే రవీంద్ర, రావూరి సతీష్ పాల్గొన్నారు.

ఫీల్డ్‌వర్క్ నూతన ఎస్ఐగా ఈశ్వర్ రావు

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు పోలీస్ స్టేషన్ లో కొత్తగా ఫీల్డ్‌వర్క్ ఎస్ఐగా కె ఈశ్వరరావును నియమించి నట్లు సిఐ వై.కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం రిపోర్ట్ చేసినట్లు తెలిపారు. 2024 బ్యాచ్ ఎస్ఐ సెలెక్ట్ కాగా గుంటూరు జిల్లాకు కేటాయిం చబడి, ఎస్పి సతీష్‌కుమార్, ఐపిఎస్ ఆదేశాల ప్రకారం చేబ్రోలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు అన్నారు. పోలీస్ సిబ్బందికి పరిచయం చేశా రు. పోలీస్ స్టేషన్ నిర్వహణ పై అవగాహన కల్పించారు.

కళాకారుడికి ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి - తెనాలి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవతో పేద కళాకారునికి శుక్రవారం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ నెల 20న జరిగిన ప్రముఖ హరి కథకులు నన్నపనేని సాంబశివరావు భాగవతార్ పదవ సంస్మరణ సభ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ 20మంది పేద కళాకారులకు రూ.5వేలు అందించారు. అనారోగ్యంతో కార్య క్రమానికి రాలేకపోయిన ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు నల్లపాటి కుటుంబ రావు ఇంటికి వెళ్లి నన్నపనేని రాంబాబు, న్యాయవాది నన్నపనేని వాసంతి, చల్లగాలి శ్రీదేవి, ప్రముఖ హారికథా భాగవతార్ బెజ్జంకి నాగమణి అందజేశారు.



చెక్కులు అందజేస్తున్న టిడిపి నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూ రైన చెక్కులను టీడీపీ నాయకులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. టిప్పర్లబజార్‌కు చెందిన మునగాల విజయదుర్గకు రూ.50,250 వేలు, శ్రీలక్ష్మి నరసింహస్వామి కాలనీకి చెందిన షేక్ బేగంకు రూ.55వేలు, వెజిటెబుల్ మార్కెట్‌కు ప్రాంతానికి చెందిన అకినపల్లి లవ్ కుమర్‌కు రూ.22,700వేల విలువైన చెక్కు లను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కార్య క్రమంలో తేలు వెంకటేశ్వరరావు, గంజి లక్ష్మయ్య, పందెటి మణికంఠ నాయకులు జగ్గారపు రాము, ఉద్దంటిగాంధి, పి. లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) :: గురజాల వారి కోర్టు నందు
ఐ.పి. నెం. 25/2025

బిట్వీన్ :
మూఢావత్ కృష్ణానాయక్ .... పిటీషనర్
వర్సెస్
కేతావత్ ఉమ్మా మరియు ఇతరులు .... రెస్పాండెంట్స్
టు :
1.Kethavath Umma S/o. Chandriya, Hindu, aged 60 years, Cultivation R/o. Door No. 1-15 Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
2.Kethavath Malla S/o. China Dhakya, Hindu, aged 52 years, Cultivation R/o. Door No.2-120, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
3.Jakkula Mallaiah S/o. Rangaiah, Hindu, aged 45 years, Cultivation R/o. Door No. 2-134 Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
4.Kethavath Tulisya S/o. Chandriya, Hindu, aged 50 years, Cultivation R/o. Door No.1-18, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
5. Banavath Sankar S/o. Butcha, Hindu, aged 45 years, Cultivation R/o. Door No. 1-137, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
6.Kethavath Nageswara Rao S/o. Chatriya, Hindu, aged 53 years, Cultivation R/o. Door No.2-17, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
7.Kethavath Lalu S/o. Chandriya, Hindu, aged 55 years, Cultivation R/o. DoorNo. 1-99, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
8.Ganneboina Lakshmaiah S/o. Pedda Guravaiah Hindu, aged 60 years, Cultivation R/o. Door No. 2-66, Kothapullareddy gudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
9. Akkem Anji S/o. Rangaiah, Hindu, aged 50 years, Cultivation R/o. Door No. 2-70, 2-70, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
10.Kethavath Balu S/o. Isra, Hindu, aged 60 years, Cultivation R/o. Door No. 1-67, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
11.Sabavath Sankar S/o. Maktha, Hindu, aged 45 years, Cultivation, Door No. 1-80, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
12.Budida Venkateswarlu S/o. Rarnulu, Hindu, aged 60 years, Cultivation, R/o. Door No.2-150, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
13.Ganneboina Devaiah S/o. Guravaiah, Hindu, aged Cultivation R/o. Door No. 1-119, 50 years, Kothapullareddy gudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
14.Ganneboina Anji S/o. Devaiah, Hindu, aged 48 years, Cultivation R/o. Door No. 1-118, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
15.Kotapati Pitchi Reddy S/o. Venkata Reddy Hindu, aged 60 years, Cultivation R/o. Door No. 2-213, Kandlakunta Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
16. Official Receiver, District court campous, Guntur

పై నంబరు ఐ.పి. మీ అందరిపై దాఖలు చేయబడి, పిటిషనర్‌ని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషన్ వేయగా, శ్రీకోర్టువారు రెస్పాండెంట్లు అయిన మీ అందరికీ జనరల్ నోటీసుల నిమిత్తం ప్రకటనకొరకు ఆర్డరు వేసినందున ది. 06-08-2025 వతేద ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా ప్లీడరుగారి ద్వారా గానీ శ్రీకోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయని యెడల మీ పరోక్షమందు పిటీషన్ తీర్మానించ బడునని తెలియజేయటమైనది.
వాయిదా తేది.06.08.2025

ఇట్లు,
చిలమకూరి నాగిరెడ్డి,
నిమ్మల శ్యామలాదేవి
పిటిషనర్ తరపు న్యాయవాదులు
సెల్ నెం. 9441129568

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) :: నర్సరావుపేట,
ఇ.ఏ.నెం.109/2024 ఇన్ ఇ.పి.నెం. 47/2023
ఇన్ ఓ.యస్.నెం.7/2020

1) తియ్యగూర నాగరత్నమ్మ (డైడ్)
2) నక్కా కోటేశ్వరమ్మ వురఫ్
తియ్యగూర కోటేశ్వరమ్మ ...డి.హెచ్.ఆర్./పిటీషనర్
వర్సెస్
టు
R4) రాచుమల్లు సుబ్బారావు, తండ్రి లేటు శ్రీరామమూర్తి, శ్రీ మల్లేశ్వరి నిలయం, 1వ అంతస్థు, యమ్.వి.నారాయణపురం, చిలకలూరిపేట-522616, పల్నాడు జిల్లా, ... ప్రపోజ్డ్ యల్.ఆర్

పైన తెలిపిన కేసును డి.హెచ్.ఆర్. 1వ, 2వ ప్రతివాదులపై డిక్రీ అమలు నిమిత్తము పై కోర్టులో ఇ.పి. దాఖలు చేసి దరిమిలా 1వ జె.డి.ఆర్. చనిపోయి నందున వారి స్థానములో వారసులుగా మిమ్ములను చేర్చుటకు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టుద్వారానూ, పోస్టల్ ద్వారానూ పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. ఇట్టిస్థితిలో శ్రీ కోర్టువారు ఈప్రకటన ద్వారా నోటీసు మీకు తెలియపరచవలసినదిగా ఆదేశించి, సదరు కేసును ది.14-08-2025కు వాయిదా వేసి వున్నారు. కనుక పైనతెల్పిన తేదీన ఉదయం 10.00 గం.లకు మీరు స్వయముగాగాని, ప్లీడరుద్వారా గాని పైకోర్టునందు హాజరై మీఆక్షేపణలు తెలియజేసుకొన వలెను. లేనియెడల సదరు కేసును మీ పరోక్షములో తీర్మానము చేయబడును.
చిలకలూరిపేట
తేది:26-07-2025
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
నక్కా రమేష్ బాబు,
న్యాయవాది, చిలకలూరిపేట
సెల్ నెం. 9848850512

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
I.A. No.550/2024 IN O.S. 478/15

దలాపూర్ ఉమాదేవి ....పిటీషనరు/వాది
ఎదిరి
శకుంతలా దేవి కేతన్ మరియు ముగ్గురు
.... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
టు
1. శకుంతలా దేవి కేతన్, భర్త బిజయ్ కేతన్,
2. నావల్కుమార్ కేతన్, S/o బిజయ్ కేతన్,
పై తెలిపిన 1, 2 రెస్పాండెంట్ల చిరునామా ఫ్లాట్ నెం. 101,చంద్రిక అపార్టుమెంట్స్, బృందావన్ గార్డెన్స్, గుంటూరు నగరము, గుంటూరు జిల్లా
3. శ్యామ్సింగ్, S/o తారీఫ్ సింగ్,
4. చంద్రకాంత్ సింగ్ భర్త శ్యామ్ సింగ్,
పై తెలిపిన 3, 4 రెస్పాండెంట్ల చిరునామా డోరు నెం. 25-4-51, ఆర్ అగ్రహారము, గుంటూరు నగరము, గుంటూరు జిల్లా.

పై తెలిపిన శ్రీ కోర్టులో పై నంబరు పిటీషనులోని పిటీషనర్/వాది మీ మీద పై తెల్పిన శ్రీ కోర్టులో దాఖలు చేసియున్న ఓ.యస్. నెం.478/2015 దావాను రెస్టోరు చేసి ఎక్స్‌పార్టీ సాక్ష్యము పెట్టుకొనుటకు తగు అవకాశము ఇవ్వవలసినదిగా శ్రీ కోర్టు వారిని ప్రార్థిస్తూ పై తెలిపిన పిటీషన్ దాఖలు చేయడమైనది. సదరు పిటీషనులో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 2025 సం॥ ఆగస్టు నెల 6వ తారీఖున ఉదయం 10.30 గం॥ లకు మీరు నేరుగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా కాని పై తెలిపిన శ్రీ కోర్టులో హాజరై శ్రీ కోర్టు వారితో మీ ఆక్షేపణలు, అభ్యంతరాలు మనవి చేసుకొనవచ్చును. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షంలో విచారించి తీర్మానం చేయుదురని ఈ పబ్లికేషన్ ద్వారా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియచేయడమైనది.
వాయిదా తేది మరియు మీరు హాజరు కాబడవలసిన తేది : 06-08-2025 ఉదయం : 10.30 గం॥లకు

రామప్రభు మాడభూషి,
పిటీషనర్ల తరపు న్యాయవాది
గుంటూరు పొన్నూరు,
తేది.18-07-2025 సెల్ నెం. 9849843562

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గోరంట్ల వేణు మాధవ్ తండ్రి నారాయణ, డోర్ నెం.6-3, రెడ్డి స్ట్రీట్, కృష్ణ మహల్ సెంటర్, చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా, వారి సమాచారము మేరకు ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా.

నా క్లైంట్ అయిన గోరంట్ల వేణు మాధవ్, గోపిదేశి అక్కమ్మ భర్త శివ పోలయ్య @ పుల్లయ్య వద్ద ది: 04-03-2022 న చిలకలూరిపేట్ లోని సబ్-రిజిస్ట్రార్ నందు రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 1801/2022 కు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 354/1994 మరియు డాక్యుమెంట్ నెం.354/1994 కు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 4155/1974 లు, ది: 20-07-2025న చిలకలూరిపేటలోని చౌత్రా సెంటర్ కు ఫోటో స్టాట్ కాపీలు తీయించుటకు వెళ్ళుచుండగా సదరు పై తెల్పిన సెంటర్ నందు పైతెల్పిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ నెం. 354/1994 మరియు 4155/1974 నా క్లైంట్ పోగొట్టుకొని వున్నారు. కావున సదరు పై తెల్పిన **డాక్యుమెంట్స్ నెం. 354/1994 మరియు 4155/1974** దొరికిన వారు, నా క్లైంట్ కు గాని మరియు అతని తరుపు న్యాయవాది అయిన నాకు గాని ఈ క్రింద ఉదహరించిన చిరునామాలకు తెలియచేయ వలసినదిగా కోరటమైనది.
స్థలం: చిలకలూరిపేట
తేది: 25-07-2025
క్లైంట్ చిరునామా:
గోరంట్ల వేణు మాధవ్ తండ్రి నారాయణ,
డోర్ నెం.6-3, రెడ్డి స్ట్రీట్, కృష్ణ మహల్ సెంటర్,
చిలకలూరిపేట టౌన్ & మండలం, పల్నాడు జిల్లా,
సెల్ : 9885425034

ఇట్లు
ఎం.నాగబాబు,
అడ్వకేట్ / నోటరీ,
చిలకలూరిపేట. సెల్ : 8328260125

Notice
IN THE COURT OF THE PRL.CIVIL JUDGE(JUNIOR DIVISION):: GUNTUR
E.P.No.243/2022 in O.S.No.1449/2021

Between:
Noah Trades rep. by its prop. Boppudi Vijaya Lakshmi rep. by spl.power of attorney Holder and another ....D.Hrs
And
Moulika Packaging Industries rep. by Verma Bala Showry Babu and another ...J.Drs
To,
J.Dr No-1: Moulika Packaging Industries Rep. by its Prop.Verma Bala Showry Babu,
J.Dr No-2: Vema Bala Showry Babu, S/o.Vema Bala Swamy, R/o 11-649/8, Sri Rama Nagar, 6th Line, Ramula Bomma, Donka Road, Gorantla, Guntur.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్స్ అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది. 29-07-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:29-07-2025

దాసరి శ్రీనివాస రావు,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్,
గుంటూరు.

వేలంప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. 89/2021 ఇన్ ఓ.యస్ 135/2021

బిట్వీన్
ఈమని జ్యోతి, భర్త : కోటిరెడ్డి,
ఉండవల్లి ... డిహెచ్‌ఆర్
అండ్
అచ్యుత గురు ప్రసాద్, తండ్రి : వెంకట సుబ్బారావు,
వల్లభాపురం .... జెడిఆర్

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్ స్వాధీనంలో గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 16-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Kollipara Sub Dist. Kollipara Mandal, Vallabhapuram Village S.No. 492/3- bounded by
East : Panchayat CC Road
South : Panchayat CC Road
West : Site of Badugu Krishna Murthy
North : Site of Avuthu Pitchireddy
within these boundaries, an extent of 117 Sq.yds. of house site with residential house bearing door No.1-119.
DHr Value : Rs. 12,50,000/-
Amin Value : Rs. 20,00,000/-
Market Value : Rs. 28,08,000/-
వేలం తేది : 16-8-2025
ఫరదర్ హియరింగ్ : 22-8-2025
నోట్ : ఇ.సి. దాఖలా జెడిఆర్, సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, తెనాలి బ్రాంచి వారికి Mortgage by deposit of title deed చేసివున్నారు. సదరు తనఖాకు లోబడి వేలంపాట జరుగవలయును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

జి.రాంబాబు,
ఎన్.హరీష్,
డిహెచ్‌ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : 9490224350



మిర్చి నారుమడులను పరిశీలిస్తున్న అధికారులు

నర్సరీ చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

రూ.360 ప్రీమియంతో రూ.90 వేల బీమా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మిర్చి నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని, నర్సరీ చట్టాన్ని అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి ఉద్యానవన శాఖ అధికారి ఎన్.సురేష్ హెచ్చరించారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా మిర్చి నారు పెంపకంపై మండలంలోని ధూళిపాళ్ల రైతుసేవా కేంద్రంలో రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ధూళిపాళ్ల, కంకణాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి మిర్చి నారు పెంపకంలో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి నర్సరీ యజమానులకు వివరించారు. విత్తన శుద్ధి కోసం సెంటు నారుమడికి 1.5 కిలోల భాస్వరం, కిలో వేప పిండి, 80 గ్రాముల పిప్రోనిల్ ఉపయోగించాలని సూచించారు. వైరస్ తెగులు నివారణకు ట్రైసోడియం ఆర్థో పాస్పేట్ ద్రావణంలో విత్తనాలను నానబెట్టి వాడాలన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు పిప్రోనిల్ లేదా స్పైనోసాడ్ పురుగు మందులను 0.3 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఉద్యాన అధికారి సురేష్ మాట్లాడుతూ నర్సరీ చట్టం 2010 గురించి నర్సరీ యజమానులకు అవగాహన కల్పించారు. నర్సరీ యజమానులు ఏడు రకాల రిజిస్టర్లు కలిగి ఉండాలని తెలియజేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఖరీఫ్ 2025-26 నందు మిరప పంటకు ఇన్సూరెన్స్ కోసం ఎకరానికి రూ.360 ప్రీమియం చెల్లిస్తే రూ.90 వేల వరకు కవరేజ్ వర్తిస్తుందన్నారు. ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవడానికి ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఫార్మర్ చాట్ అప్లికేషన్ గురించి డిజిటల్ గ్రీన్ జిల్లా కో-ఆర్డినేటర్ మస్తాన్‌వలి వివరించారు. కార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ సిబ్బంది పి.గోపి, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ కంచేటి సుబ్బారావు, నాయకులు కేదార్నాథ్, తిరుపతిరావు పాల్గొన్నారు.



మెప్మా పీడీ మురళి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మెప్మా పల్నాడు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా మురళి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా సమైక్య అధ్యక్షులు షేక్.అఖిల, సీఎంఎంలు, సిఓలు సత్కరించారు.

నేడు ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎస్టీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శనివారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహింస్తామని పల్నాడు కలెక్టర్ పి.అరుణ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మన్నుపోతున్నా మిన్నకుంటున్న అధికారులు

పర్యవేక్షణ కరువై దెబ్బతింటున్న ఓగేరువాగు కరకట్ట

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన రాగన్నపాలెం, వడ్డిపాలెం, కోమరవల్లిపాడు తదితర ప్రాంతాల వారిని వరద ముప్పు నుంచి కాపాడేందుకు 2009లో ఓగేరు వాగుకు ఇరువైపులా కరకట్టలను ఏర్పాటు చేశారు. స్థానిక ఒంగోలు బ్రిడ్జి నుంచి పెదనందిపాడు బ్రిడ్జి వరకు 30 కిలోమీటర్ల వరకు 12 మీటర్ల వెడల్పుతో రూ.17 కోట్లతో వీటిని నిర్మించారు. దీంతో లోతట్టు ప్రాంతాలవారికి వరద ముంపు తప్పింది. పొలాలు మేట వెయ్యడం, పంట నష్టాలు సైతం ఎదురుకాలేదు. గతంలో రాగన్నపాలెం, వడ్డెర కాలనీ, దిగువ గ్రామాలు కొద్దిపాటి నీటి ప్రవాహానికే నీట మునిగేవి. వాగుకు అటు వైపు వ్యవసాయ భూములు నీట మునిగేవి. పొలాలు, ఇళ్లు దెబ్బతినేవి. కరకట్టల నిర్మాణంతో ఈ ఇబ్బందులు తప్పినా ఇటీవల కాలంలో పరిస్థితి మారుతోంది. కాల్వల కరకట్టలను సంబంధిత శాఖ నిర్లక్ష్యం చేస్తుండడంతో అవి తవ్వకాలకు గురవుతున్నాయి. ఎవరికి వారే మట్టిని తవ్వేసుకున్నారు. పైగా వానలు, వరదల సందర్భంలోనూ కరకట్టలు కోతలకు గురవుతున్నాయి. వీటికి మరమ్మతులు సైతం చేపట్టడం లేదు. ఈ కరకట్టల కింద ఉన్న భూమి సర్వే నంబర్ నుంచి కొందరు వ్యాపారులు బ్యాంకు రుణాలు సైతం తీసుకున్నట్లు సమాచారం. అయినా అధికారులేమీ పట్టించుకోవడం లేదు. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే గతంలో మాదిరి ముంపు ముప్పు తప్పదని స్థానికులు వాపోతున్నారు.



కోతలకు గురౌతున్న కరకట్ట

అనాథలైన పిల్లలకు అండగా ఎమ్మెల్యే అరవిందబాబు

కుటుంబాన్ని కోల్పోయిన అక్కాతమ్ముళ్లను ఇంటికి తీసుకెళ్లి దత్తత



బాధిత పిల్లలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అప్పటికే తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు తమ సంరక్షకురాలిగా ఉన్న నాన్నమ్మనూ కల్పోవడంతో వారికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అండగా నిలిచారు. అక్కా తమ్ముణ్ణి దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. వివరాల ప్రకారం.. నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌కు చెందిన మేదరమెట్ల వెంకట్రావు, లక్ష్మి దంపతులకు కుమారుడు వెంకట శివరాం, కుమార్తె శ్రీవైష్ణవి ఉన్నారు. లక్ష్మీ 12 ఏళ్ల క్రితం, తండ్రి వెంకట్రావు ఈ ఏడాది జనవరిలో అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఇద్దరు చిన్నారుల సంరక్షణ, పోషణ భారాన్ని నానమ్మ వెంకాయమ్మ మోస్తోంది. అయితే ఆమెకూడా వృద్ధాప్యం కారణంగా గురువారం మరణించడంతో 15 ఏళ్ల శ్రీవైష్ణవి, 12 ఏళ్ల వెంకట శివరాం అనాథలయ్యారు. ఏమీ తోచని స్థితిలో వీరిద్దరూ కలిసి ప్రకాష్ నగర్‌లోని ఎమ్మెల్యే అరవింద్‌బాబు ఇంటికి చేరారు. వారికొచ్చిన కష్టాన్ని విన్న ఎమ్మెల్యే వెంటనే ఆ పిల్లలిద్దర్నీ తన వాహనంలో ఎక్కించుకుని వారింటికి వెళ్లారు. నాన్నమ్మ అంత్యక్రియలు చేయించి పిల్లల్ని తన ఇంటికి తీసుకెళ్లారు. మీ చదువులు, బాగోగులన్నీ తాను చూసుకుంటానని ధైర్యం చెప్పి తన ఇంటికి తీసుకెళ్లారు. సొంత బిడ్డల్లాగే చూసుకోవాలని ఎమ్మెల్యే తన భార్యకు పిల్లల్ని అప్పజెప్పారు. వారిని బాగా చదివించి ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత తాను తీసుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు తెలిపారు.

మాచర్ల నియోజకవర్గానికి పెద్దఎత్తున నిధులు

- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రహదార్ల నిర్మాణం
- దమ్ము ట్రాక్టర్ల వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయి
- అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలో మంత్రి జనార్ధన్‌రెడ్డి



ప్రజాశక్తి - మాచర్ల, వెల్దుర్తి, కారంపూడి

వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో అభివృద్ధి అత్యంత దయనీయస్థితిలో ఉన్న మాచర్ల నియోజకవర్గానికి సీఎం చంద్రబాబు పెద్ద ఎత్తున నిధులిస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయనకు టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. మాచర్లలోని 8వ వార్డులో రూ.56 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. రూ.23 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. సుపరిపాలన - తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, సైడు కాల్వల్లేవని మంత్రికి సొసైటి కాలనీ వాసులు విన్నవించగా పరిష్కారానికి అధికారులను మంత్రి ఆదేశించారు. వెల్దుర్తి మండలం రచ్చమల్లపాడు గ్రామానికి రూ.1.30 కోట్ల నాబార్డు నిధులతో రహదారికి శంకుస్థాపన చేశారు. కారంపూడి ఎస్సీ కాలనీలో రూ.15 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒప్పిచర్ల గ్రామంలో రూ.20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, రూ.20 లక్షలతో ముస్లిమ్ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, నాయకులు కేశవరెడ్డి, దుర్గారావు, చినవెంకట్రామిరెడ్డి, మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, సైదయ్య, మధు, కమిషనర్ వేణుబాబు, వెల్దుర్తి ఎంపిపి సంజీవరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ వాణి, కారంపూడి సర్పంచ్ సరస్వతిభాయి బాలునాయక్, వైస్ ఎంపీపి రమాదేవి పూర్ణయ్య, కెసిపి జనరల్ మేనేజర్ వెంకటరమణ, అంజయ్య, పుల్లయ్య, సురేష్ యాదవ్, రాము, సత్యం, శ్రీను, శేషగిరి పాల్గొన్నారు.

పిన్నెల్లి సోదరులు ఎక్కడ తలదాచుకున్నారో?

ఏ పాపం తెలియని చంద్రబాబును అక్రమ కేసులతో జైల్లో ఉంచినప్పుడు లేవని నోర్లు మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిన మిథున్‌రెడ్డి జైలుకు పోతే లేస్తున్నాయని మంత్రి జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే నెలలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ నగదు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. రెండు దశాబ్దాలుగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులు సాగించిన అరాచక పాలనలో ఎన్నో పాపాలను మూట కట్టుకున్నాడని, ఇప్పుడు ఎక్కడ తలదాచుకున్నారో తెలిని పరిస్థితి నెలకొందని ఎద్దేవ చేశారు.

రాష్ట్రంలో 2వేలకోట్లతో రహదారుల నిర్మాణం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.రెండు వేల కోట్లతో 14 వేల కిలోమీటర్ల మేర రహదారులు నిర్మిస్తున్నామని రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. సత్తెనపల్లి పట్టణంలో 3.42 కోట్లతో నిర్మించిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌ను, 75 లక్షలతో నిర్మించిన ఉప ఖజానా కార్యాలయాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ 28 వేల కిలోమీటర్లలో రహదారులపై గుంతలను పూడ్చామని, 22 వేల కిలోమీటర్ల రహదారులను ఆరు నెలల్లో పూర్తి చేశామని చెప్పారు. రోడ్లపై దమ్ము ట్రాక్టర్లు తిప్పటం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని, దమ్ము చక్రాలకు పట్టాలు అమర్చుకోవాలని టాక్టర్ యజమానులను కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు చిత్రం విడుదల నేపథ్యంలో జనసేన నాయకులు తోటి భవనారాయణ ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వరరావు, యార్డు చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, నాయకులు రామస్వామి, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, మల్లారెడ్డి, మోహన్‌బాబు, గజానన, అప్పారావు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాద బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో అగ్ని ప్రమాదం జరిగి, నష్టపోయిన రైతులకు క్వింటాకు 7000 రూపాయలు చొప్పున నష్టపరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కేబి భవన్‌లో కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరుతూ రైతు సంఘం ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2024 జనవరి 19న జరిగిన అగ్నిప్రమాదంలో 294 మంది రైతుల పసుపు బస్తాలు కాలి బూడిద అవడం దురదృష్టకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనేక పోరాటాలు,



మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి

ఆందోళనలు చేసిన ఫలితంగా నష్టపోయిన పసుపు అగ్ని ప్రమాద బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. వెంటనే నష్టపోయిన పసుపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం ప్రకారం కోల్డ్ స్టోరేజ్ యజమాని నుండి 10 కోట్ల రూపాయలను రాబట్టి నష్టపోయిన రైతులకు ఇస్తామని ప్రకటనలు ఇచ్చారే తప్ప, ఇప్పటికీ రైతులకు నష్టపరిహారం పూర్తి స్థాయిలో చెల్లించ లేదన్నారు. ఘోర అగ్ని ప్రమాదం జరగడంతో పసుపు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. శనివారం ఇన్స్యూరెన్స్ కంపెనీ నుండి 36 కోట్లు క్లెయిమ్ రాగా, రైతుల ఖాతాలకు 20 కోట్ల 54,000, ట్రేడర్స్‌కు 4.75 కోట్లు విడుదలయ్యాయని అన్నారు. రావాల్సిన 10 కోట్ల రూపాయలను కోల్డ్ స్టోరేజ్ యజమాని నుండి రాబట్టి, రైతులకు ఇస్తామని ఆనాడు ప్రభుత్వం, కోల్డ్ స్టోరేజ్ యజమానితో ఒప్పందం చేసిన ఇప్పటికీ రైతుల ఖాతాలలో జమ కాలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం కృషిచేసి, కోల్డ్ స్టోరేజ్ యజమాని అకౌంట్లో జమ అయిన డబ్బును రైతులకు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద రైతుల పోరాట కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు కాజా వెంకటేశ్వరరావు, ములకా శివసాంబిరెడ్డి, వై.బ్రహ్మేశ్వరరావు, కె.ఈశ్వర రెడ్డి, భీమవరపు అమ్మిరెడ్డి, జెట్టి బాలరాజు, మోదుగుల శ్రీనివాసరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న రైతులు

కౌలు చెల్లింపునకు చర్యలు తీసుకుంటాం

ప్రజాశక్తి - తుళ్లూరు

వార్షిక కౌలు చెల్లింపుకు సంబంధించిన అర్జీలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి పి.జయశ్రీ చెప్పారు. రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. రాజధాని రైతులకు ప్రభుత్వం 11వ ఏడాది వార్షిక కౌలు చెల్లించింది. అయితే కొంత మందికి కౌలు సొమ్ము జమ కాలేదు. దీంతో రైతులు గ్రీవెన్స్‌లో కౌలు సొమ్ము చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ మేరకు అర్జీలు అందజేశారు. ఈ విషయమై నోడల్ అధికారి మాట్లాడుతూ వార్షిక కౌలుకు సంబంధించి రైతులు అందజేసిన అర్జీలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తామని చెప్పారు. గ్రీవెన్స్‌డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.సాయి శ్రీనివాస నాయక్, ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, జి.రవీందర్, జి.భీమారావు, ఎజి చిన్నికృష్ణ, సర్వే విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పాండురంగరావు రామకృష్ణన్, సామాజిక సంక్షేమ విభాగం డిసిడివో బి.శ్రీనివాసరావు, డెవలప్ మెంట్ ప్రమోషన్ జోనల్ జాయింట్ డైరెక్టర్ సిహెచ్.మధుసూదనరావు, తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



వీల్‌చైర్ అందజేస్తున్న నాయకులు

పేదరిక నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి - తాడేపల్లి

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా (పి4) బంగారు కుటుంబం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ గంటమనేని శకుంతల అన్నారు. శుక్రవారం తాడేపల్లి లంబాడి పేటలో బంగారు కుటుంబం (పి4) కార్యక్రమంలో భాగంగా ఆమె టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు తో కలిసి పి4లో నమోదైన వాసుపల్లి ప్రభాకర్‌కి రోటరీ క్లబ్,స్థానిక నాయకుల సహకారంతో వీల్ చైర్, వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ శకుంతల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా దాసు, దారానాని, బుదాల రవి, అద్దంకి మురళీ,తాడిబోయిన భాస్కర్, కాకుమాను కుమార్, వాసుపల్లి బాబురావు, మున్నంగి సంజీవరెడ్డి, గోలిసౌరి, కంభం సాయిచంద్, కంచర్ల రామారావు, ఎస్.కె.సైదా, మస్తాన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - మంగళగిరి

వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శిథిలావస్థలో ఉన్న గోడలు, పాత భవనములు శిథిలా వ్యవస్థకు చేరడంతో కూలే ప్రమాదం ఉంది కమిషనర్ ఎస్.అలీం తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగితే కాల్ సెంటర్ నెంబర్లు (7093912653, 08645- 295193) ఫోన్ చేసి ముందస్తు సమాచారం అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు.

సాంకేతిక విప్లవానికి అనుగుణంగా పాఠ్య ప్రణాళిక రూపకల్పన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక విప్లవం నిత్య నూతనంగా కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థుల భవితకు భరోసానిచ్చేలా పాఠ్య ప్రణాళిక రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య మధు మూర్తి అన్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుండి కొత్త పాఠ్య ప్రణాళిక ప్రకారం పాఠ్య ప్రణాళిక సవరణ ప్రక్రియకు సంబంధించి ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజుల వర్క్ షాప్(కార్యశాల) శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆచార్య మధు మూర్తి మాట్లాడుతూ నూతనంగా అమల్లోకి రానున్న పాఠ్య ప్రణాళిక చట్రంలో "11 కోర్ పేపర్లతో మేజర్, 4ఎలక్టివ్ పేపర్లు, 6 మైనర్ ఉంటాయని పేర్కొన్నారు. మొత్తం 12 సబ్జెక్టులకు సంప్రదాయ డిగ్రీ ప్రోగ్రామ్‌ల మోడల్ సిలబస్ తయారీ కమిటీలు ఏర్పాటు చేసి పాఠ్య ప్రణాళిక సవరణ ప్రక్రియను వర్క్ షాప్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్వాంటం టెక్నాలజీని అందిపుచ్చుకునేలా సిద్ధం కావాలి

సాంకేతిక విప్లవంలో భాగంగా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్వాంటం టెక్నాలజీ గురించి చర్చ జరుగుతోందని నేటితరం విద్యార్థులు ఆ టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి అనుగుణంగా పాఠ్యాంశాల రూపకల్పన చేయాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని మధుమూర్తి గారు గుర్తు చేశారు. విద్యార్థులు ఉద్యోగార్థులుగానే మిగిలిపోకుండా పారిశ్రామిక వేత్తలుగా, సంపద సృష్టికర్తలుగా ఎదగాలంటే సాంకేతిక శోభతో కూడిన విద్యా విధానం అవసరమని, నూతన విద్యా విధానం కూడా అదే సూచిస్తోందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి కార్యదర్శి టి.వి.శ్రీకృష్ణమూర్తి, కో ఆర్డినేటర్ డాక్టర్ జి.రోశయ్య,, జి.శ్రీరంగం మాధ్యూ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య మధుమూర్తి, అధ్యాపకులు

ఆలోచన దృక్పథమే మనలను నాయకుడిగా తీర్చి దిద్దుతుంది : ఎమ్మెల్సీ ఆలపాటి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి, పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - పెదకాకాని

మన ఆలోచన దృక్పథమే మనలను నాయకుడిగా తీర్చిదిద్దుతుంది ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వివా పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఐక్యరాజ్యసమితి నమూనా సదస్సు జరిగింది. అంతర్జాతీయ వ్యవహారాలపై అవగాహన, నాయకత్వ నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా వివా ది స్కూల్ విద్యార్థులు నిర్వహిస్తున్న మోడల్ యునైటెడ్ నేషన్ (ఐక్యరాజ్యసమితి నమూనా) కార్యక్రమం ప్రారంభించారు. గౌరవ అతిథులుగ రోటరీ ఇంటెల్ డిస్ట్రిక్ట్ పూర్వ గవర్నర్ డాక్టర్ రవి పడ్డమాని, వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ హాజరయ్యారు. మూడు రోజులపాటు ఈ సదస్సు జరగనుంది. ఈ సందర్భంగా ఐదవతరగతి విద్యార్థి భట్టు స్వారిక ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం అలరించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కె.ఎస్.రావు, ప్రిన్సిపాల్ సిహెచ్. సరళ , మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేల గళ్కా మాధవి

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక శ్రీరామ్ నగర్ సచివాలయ బిల్డింగ్‌లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతుల కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందన్నారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు అవ్వాలనే లక్ష్యంతో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, శిక్షణ అనంతరం వారందరు ఒక్క బృందంలాగా తయారై, ఒక పరిశ్రమ స్థాపించేలాగా చొరవ తీసుకుంటున్నామని, ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని

- చెరువులో అడుగంటిన నీటి నిల్వలు
- సమయపాలన లేని నీటి సరఫరా
- పెరిగిన తుమ్మ చెట్లు

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో గత నెల రోజులుగా తాగునీరు సమస్య ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో వెనిగండ్ల గ్రామాలలో మంచినీటి ఫిల్టర్ ట్యాంక్ లను చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ పంచాయతీ అధికారులకు ముందు చూపు లేకపోవడం, ఎంత నీరు అవసరమో ప్రణాళిక లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో తాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. చెరువుల్లో నీరు బాగా తక్కువగా ఉన్నాయని వెనిగండ్ల చెరువు జమ్ము నాసు గడ్డితో చెరువులో తుమ్మ చెట్లు పెరిగి అధ్వానంగా ఉందని, చెరువు నిర్వహణ సరి లేదని, నీరు అడుగున కొద్దిగా మాత్రమే ఉన్నాయని, గుంటూరు ఛానల్ కాలువ గతంలో ప్రవహిస్తున్న సమయంలో గ్రామంలోని చెరువు కనీస స్థాయి నీటి నిల్వలు చేసుకో పోవడం వల్లే నీటి సమస్య తలెత్తిందని ఆయన అన్నారు. ప్రస్తుతం గుంటూరు ఛానల్ కు నీటి సరఫరా ఇన్ టైంలో నీరు వదలక పోవడం కాలువ మరమ్మతులు లేటుగా చేపట్టడం అధికారుల నిర్లక్ష్యంతో వేలాదిమంది తాగునీటి సమస్య ఎదుర్కోవాల్సి వచ్చిందని, ఇప్పటికైనా పంచాయతీ అధికారులు యుద్ధ ప్రతిపాదిక మీద గుంటూరు ఛానల్ నుండి చెరువుకి నీరు పెట్టాలని, లేనిపక్షంలో చెరువులో ఉన్న కొద్ది వాటర్ అయి పోతే గ్రామంలో తీవ్రమైన నీటి సమస్య ఏర్పడుతుందని అన్నారు. గుంటూరు ఛానల్ కాలువలో గుర్రపు డెక్క, తూటాకు వంటివి సక్రమ పద్ధతిలో తొలగించక పోవడం గుర్రపు డెక్కకు రసాయనాలు పిచికారి చేయడం వలన నీరు విశ్వపూరితంగా మారాయని, ఇప్పటికైనా కాలువ నీరు వదలాలని చెరువు నింపాలని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్రజల నీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. వెనిగండ్ల పంచాయతీలో అడ్మినిస్ట్రేషన్ చాలా అధ్వానంగా ఉందని ప్రజలు పంచాయితీ చుట్టూ తిరిగి ఎన్ని అర్జీలు పెట్టినా ఒక సమస్య కూడా పరిష్కారం కావడం లేదని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలు బుట్ట దాఖలు తప్ప ఒక్క సమస్య కూడా పరిష్కరించడం లేదని అన్నారు.



వెనిగండ్ల చెరువును పరిశీలిస్తున్న నన్నపనేని శివాజీ

సినిమా సమీక్షలపై 'మా ఎపి' సీరియస్

ప్రజాశక్తి-తెనాలిరూరల్



సినిమాలపై సమీక్షలు నిర్వహించకుండా న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని సినీదర్శకుడు దిలీప్ రాజా అన్నారు. స్థానిక మా-ఎపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యయ, ప్రయాసాలతో సినిమాలను చిత్రీకరించిన నిర్మాతలకు, నటులకు, ఆర్టిస్టులకు సమీక్షల పేరుతో నిర్వహిస్తున్న సమావేశాలు, రాస్తున్న పిచ్చి రాతలు ప్రాణంతకంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా రివ్యూలు రాస్తున్నవారివి ఏకాభిప్రాయాలేకాని ప్రేక్షకాభిప్రాయాలు కావని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు బసవరత్న, గంగారపు సుబ్బారావు, చిన రాయుడు పాల్గొన్నారు.

నేడు మంత్రి సవిత పర్యటన

ప్రజాశక్తి - వినుకొండ

నేడు పల్నాడు జిల్లా వినుకొండ నియోజక వర్గంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పర్యటించనున్నారని శుక్రవారం మంత్రి కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. విజయవాడ నుంచి రోడ్డు మార్గంలో శనివారం ఉదయం 10.30 గంటలకు వినుకొండకు మంత్రి సవిత చేరుకోనున్నారు. అసెంబ్లీలో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులతో కలిసి వినుకొండలోని రోడ్డు ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు. అనంతరం నూజెండ్ల మండలంలో ఐనవోలు జరిగే సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో, నూజెండ్ల మండల పీఏసీఎస్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు విజయవాడకు మంత్రి తిరుగుపయనమవుతారు.



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌కు 74 అర్జీలు

ప్రజాశక్తి - వినుకొండ

ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ప్రజల కోసం పనిచేయడం ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యత అని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. వివిధ సమస్యలపై 74 అర్జీలు వచ్చాయి. రెవిన్యూ, తాగునీరు, విద్యుత్ సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆంజనేయులు ప్రతి ఫిర్యాదు వ్యక్తిగతంగా పరిశీలించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలపై సానుభూతితో స్పందించడమే కూటమి ప్రభుత్వ విధానం అన్నారు. కార్యక్రమంలో స్థానిక జిడిసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, ప్రజాప్రతినిధులు, అధికారుల బృందం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



వర్షానికి అధ్వానంగా మారిన బస్టాండ్ సెంటర్

అధ్వానంగా దుర్గి బస్టాండ్ సెంటర్

ప్రజాశక్తి - దుర్గి

దుర్గి బస్టాండ్ సెంటర్ అధ్వానంగా ఉందనీ, రోడ్డు విస్తరణ పనులు చేపట్టమని రోడ్డు భవనాల శాఖ మాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి మండల జనసేన పార్టీ అధ్యక్షులు రుద్రాల రవి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. దుర్గి బస్టాండ్ సెంటర్లో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజ్ వ్యవస్థ గురించి వివరించారు. మండలం చుట్టూ 12 గ్రామాల ప్రజలు దుర్గికి వచ్చి తమ అవసరాలను తీర్చుకుంటారని, బస్టాండ్ సెంటర్ ఇరుకుగా ఉండడంతో యాక్సిడెంట్లు అవుతున్నాయని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో వర్షం నీరు రోడ్డు చేరుతోందన్నారు. రోడ్డుపైన చిరువ్యాపారాలు చేసుకుంటుండడంతో ఇరుకుగా మారిందన్నారు. దీనిపై మంత్రి, ఎమ్మెల్యేఽ అయ సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని జనసైనికులు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జనసేన కార్యకర్తలు రామాంజనేయులు, వెంకటేశ్వర్లు వెంకట్రామయ్య గూడా హరీష్ ఉన్నారు.

స్కానింగ్ పరీక్షల్లో నిబంధనలు పాటించండి

పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు వైద్య ఆరోగ్య శాఖ సూచించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవి హెచ్చరించారు. శుక్రవారం నరసరావు పేట పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ రవి అధ్యక్షతన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భస్థ శిశువు వివరాలు బహిర్గతం చేయడం, భ్రూణ హత్యలకు పాల్పడటం చేయరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టం ప్రకారం జైలు శిక్ష, జరిమాన విధించ డంతోపాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రద్దు చేసి స్కాన్ సెంటర్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. సరోగసీ (అద్దె గర్భం) ప్రక్రియ కొరకు దరఖాస్తు చేసుకున్న దంపతులు, అద్దె గర్భం దాల్చే తల్లికి కోర్టు ఆదేశాల మేరకు అర్హత పత్రాన్ని మంజూరు చేయడానికి కమిటీ ఆమోదం తెలిపిందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రవి

డిసిహెఎస్ డాక్టర్ ఎం.ప్రసూనా పల్నాడు, ఏరియా హాస్పిటల్ గైనకాలాజీ హెచ్ఓడి డాక్టర్ కె విజయలక్ష్మి, సత్తెనపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హెచ్ఓడి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి లక్ష్మణరావు, డాక్టర్ ఎస్ గిరిరాజు, రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీంమోహిద్దీన్, ఆశావర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.శివ కుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

రాయితీ రుణాలకూ సిబిల్ కీలకం : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

పేదల నుంచి వృత్తి నిపుణుల వరకు ప్రభుత్వం అందించే రాయితీ రుణాలకు సిబిల్ స్కోర్ కీలకంగా మారిన విషయాన్ని ప్రతిఒక్కరు గమనించాలని ప్రభుత్వ చీఫ్‌విప్, విను కొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. లేదంటే పథకాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నప్పటికీ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావని తెలిపారు. ఇటీవల మారిన ఈ నిబంధనల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని, క్రెడిట్ స్కోరును కాపాడుకోవాలని అన్నారు. నైపుణ్యం ఉన్న వారికే వ్యాపార అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. స్థానిక ఎల్ఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆంజనేయులు పాల్గొన్నారు. ఫోటోగ్రాఫర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ అసోసి యేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సుందరయ్య కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని ఐదవవార్డులోని సుందరయ్య కాలనీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో సుమారు రూ.9కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ సిసి రోడ్లు, డ్రైనేజీలు, గుంటూరు బస్టాండ్ సెంటర్ నుంచి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వరకు బ్యూటిఫికేషన్ పనులు, జానపాడు రోడ్డులో నూతనంగా నిర్మించబోయే రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద మంచినీటి పైపులైన్ షిఫ్టింగ్ పనులకు శంకు స్థాపన చేసినట్లు తెలిపారు. 2014-19 మధ్య సుందరయ్య కాలనీలో మంచినీటి వాటర్ ప్లాంట్, పాఠశాల నిర్మాణం సొంత నిధులతో ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో సుందరయ్య కాలనీలో కనీసమౌలిక సదుపాయాలు కల్పించలేదని తెలిపారు. కాలనీవాసులు స్థానికంగా ఉండే సున్నపు మిల్లులో కూలి చేసుకుంటారని పేదలు ఎక్కువగా ఉండే కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న మున్సి పల్ భవన నిర్మాణాన్ని పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వైద్యుడు ఉన్నం నాగమల్లికార్జునరావు, తెలుగు దేశం, బిజెపి, జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ : ఎడిఎ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతులు వరి నారుమళ్లు పోసుకొనే ముందు తప్పని సరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని నరసరావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కెవి శ్రీనివాసరావు సూచించారు. ప్రజాశక్తితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడుతూ ప్రస్తుతం నాగార్జున సాగర్ జలాశయంలో నీటి లభ్యత ఆశాజనకంగా ఉండడంతో రైతులు వరి నారుమళ్ళు సిద్ధమవుతున్నారనీ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన మొలక శాతాన్ని తప్పని సరిగా చూడాలని విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం వద్ద తప్పని సరిగా రశీదు తీసుకోవాలని చెప్పారు. వరి సాగుకు ముందు పొలాన్ని సాగుకు అనువుగా ఉండే విధంగా దుక్కిదున్ని సిద్ధం చేసుకోవాలన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమాల ద్వారా సమగ్ర కలుపు నివారణ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. పంట నమోదు చేయించాలని తద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం పొందడానికి, పంటను అమ్ముకొనేందుకు వీలుగా ఉంటుందన్నారు. గ్రామంలో కౌలు గుర్తింపు కార్డు తీసుకున్న రైతులు గ్రూపులుగా ఏర్పడి బ్యాంకులో పంటరుణాలు పొందేందుకు వీలుపడుతుందని తెలిపారు.



ఏడిఏ శ్రీనివాసరావు

ప్రధానమంత్రి పసల్ బీమా కింద మినుము, పెసర, కంది పంటలకు ఈనెల 30లోపు, వరి పంటకు ఆగస్టు 15 లోపు బ్యాంకు లోను తీసుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. మీసేవా కేంద్రాల్లో ప్రీమియం చెల్లించాలన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని ఎక్కువ పొలం కలిగిన రైతులు ఒకే పంటను సాగు చేయకుండా పలు రకాల పంటలు సాగు చేయాలన్నారు. పంటల సాగులో రైతులు నాణ్యత కలిగిన మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు.

పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఈపూరు



నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణం చేయిస్తున్న డైరెక్టర్లు

మండలంలోని అంగలూరు పిఎసిఎస్ నూతన పాలక వర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసింది. కార్యక్రమానికి ఆంజనేయులు, జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. చైర్మన్ తిరుమలశెట్టి బాలయ్య, డైరెక్టర్లు పాశం యల్లమంద, సోమిశెట్టి ఆంజ నేయులుచే మక్కెన మల్లికార్జునరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జీవి మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా పాలకవర్గ సభ్యులు గుర్తింపు పొందుతారని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ పిఎసిఎస్‌ల ఆర్థిక బలోపేతానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో జనసేన వినుకొండ నియోజకవర్గ సమన్వయకర్త నాగ శ్రీనురాయల్, పల్నాడు జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, ఈపూరు సొసైటీ అధ్యక్షులు వి.హనుమయ్య, డైరెక్టర్ అయినాల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొల్లా వెంకట కోటయ్య, నర్రా కిషోర్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న పత్యేకాధికారి

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని లింగారావుపాలెం హైస్కూల్, సొలస ఎంపిపి పాఠశాల (మెయిన్), బోయపాలెం వేద పాఠశాలలను మండల ప్రత్యేకాధికారి ఎ.బాలసుబ్రహ్మణ్యం శుక్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. వేదపాఠశాలలో విద్యార్థుల ప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల్లో పార్థీనియం మొక్కల తొలగించాలని ఆదేశించారు. పరిశీలనలో ఎంపిడిఓ జి.హేమలతాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో విత్తన దుకాణాలను సత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రవిబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. బిల్లుపైన విత్తన రకం, లాట్ నెంబర్ సరిగా ఉందో లేదో సరి చూసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు లైసెన్స్ ఉన్న డీలర్ నుండే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కంపెనీ పేరు లేని ప్యాకెట్‌లలో విత్తనాలు విక్రయిస్తే కొనుగోలు చేయవద్దని తెలియజేశారు. అటువంటి వ్యక్తుల సమాచారం వ్యవసాయ శాఖాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మండలం వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి ఉన్నారు.

డీలర్లు సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి - క్రోసూరు

రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని క్రోసూరు మండల తహసీల్దార్ వి.వి. నాగరాజు అన్నారు. క్రోసూరులో బుధవారం ఏర్పాటు చేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చివరి లబ్ధిదారుడు వరకు రేషన్‌బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. షాప్‌లో బియ్యం అందుబాటులో ఉంచాలనీ, తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని అన్నారు. ఈనెల 26నుంచి 31వ తేదీ వరకు వికలాంగులకు, వృద్ధులకు ఇంటికి వెళ్లి రేషన్ ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ, డీలర్లు పాల్గొన్నారు.



పోస్టరు ఆవిష్కరిస్తున్న సినీ నటుడు సుమన్, ఇతరులు

రేపు ఉచిత మెగా వైద్యశిబిరం

పోస్టర్లను ఆవిష్కరించిన సినీ నటుడు సుమన్

ప్రజాశక్తి - క్రోసూరు

క్రోసూరు మండలం అనంతవరంలో ఈనెల 27వ తేదీన ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సహృదయ ఫౌండేషన్ అధ్యక్షులు పోతురాజు శ్రీనివాసరావు (పట్టేల శీను), గణేష్ యూత్ కమిటీ చైర్మన్ రౌతు రవీంద్ర కుమార్ శుక్రవారం తెలియజేశారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరం ప్రచార పోస్టర్లను ప్రముఖ సినీనటుడు సుమన్ శుక్రవారం గుంటూరులో ఆవిష్కరించారు. సుమన్ మాట్లాడుతూ వైద్యశిబిరాన్ని క్రోసూరు మండల ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. పోతురాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్య శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. వైద్యశిబిరం విజయశ్రీ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బ్యాంక్ సిబ్బంది

నగదు రహిత లావాదేవీలపై అవగాహన ముఖ్యం

ప్రజాశక్తి - తెనాలి

డిజిటల్ చెల్లింపులు, నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని యూనియన్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ జి.శ్వేత అన్నారు. జెఎంజె మహిళా కళాశాలలో శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ సహకారంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బ్యాంక్ ఖాతా ఉండాలని, ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన డిజిటల్ చెల్లింపులు, నగదు రహిత లావాదేవీల పై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాలకు చెందిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శాంత కుమారి, చెంచుపేట ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్ గుప్తా, రిసోర్స్ పర్సన్లు వై.బాబురావు, బి.నరసింహ నాయక్, ఎం.రామకృష్ణ, వి.ప్రకాష్‌బాబు పాల్గొన్నారు.



పాఠశాలలో మలేరియా మాసోత్సవం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక మారీస్‌పేటలోని మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో శుక్రవారం మలేరియా మాసోత్సవం అవగాహన, ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని రంగిశెట్టి నగరాజకుమారి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో మలేరియా మాసోత్సవం ప్రాధాన్యతను సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్ వివరించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, టైఫాయిడ్, బోదకాలు, డెంగీ, చికున్ గున్యా వ్యాధులు, వాటి నియంత్రణకు దోమలను అరికట్టే విధానాలను వెల్లడించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, మరి ముఖ్యంగా నీటి నిలువ లేకుండా చూసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, కె.భవ్య, ఎం.వైష్ణవి, షేక్ షాహినా, షేక్ నవీద్, సంకా శరత్ బాబు, వాణి, నర్రా భూలక్ష్మి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

234వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 234వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఎఐఎఫ్‌టియు న్యూ నాయకులు కె.ఆదినారాయణ ప్రారంభించారు. దీక్షలలో దర్శి నాగమల్లీశ్వరి, వేము రిబ్కా, కొప్పుల అంకమ్మ, ఏడుకొండలు, కాసమ్మలు కూర్చున్నారు. కార్యక్రమంలో బురగ అంకయ్య, వై.సాంబశివరావు, సుభాని, యహెూషువ, గంగా, ఎం.గురవయ్య, తుపాకుల నాగేశ్వరరావు, ఖాసీం, బాషా, పిచ్చయ్య, హగ్గయ్య, మహిళలు పాల్గొన్నారు.

అచ్యుతానందన్ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

కేరళ సిపిఎం నేత, మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి.ఎస్.అచ్యుతానందన్ సేవలు చిరస్మరణీయమని ఫిరంగిపురం సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి అన్నారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో అచ్యుతానందన్ సంతాప సభ జరిగింది. తొలుత సిఐటియు మండల నాయకులు బోయలపల్లి ఇబ్రహీం, శామ్యుల్ అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మస్తాన్‌వలి మాట్లాడుతూ కేరళ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన అచ్యుతానందన్ మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు 85 సంవత్సరాల పాటు కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అతి చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీలో చేరి అచ్యుతానందన్ కేరళలో జరిగిన ఎన్నో ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించారన్నారు. ఎమ్మెల్యేగా, ముఖ్య మంత్రిగా పని చేసినప్పటికీ రూపాయి కూడా సంపాదించుకోకుండా ఇప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటూ కొడుకు దగ్గరే నివాసం ఉంటున్నారని ఇలాంటి నిస్వార్థ నాయకులను మనం ఎప్పుడు చూడలేమని కొనియాడారు. ప్రజలు అలాంటి రాజకీయ నాయకులు ఆదర్శవంతంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. రామారావు, సతీష్, అనోక్, ఓర్సు బాలయ్య, జి.వెంకటేశ్వరరావు, సునీత, ఏసు, తదితరులు పాల్గొన్నారు.



అచ్యుతానందన్‌కు నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

ప్రతి ఒక్కరూ డ్రైడే - ఫ్రైడేను పాటించాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దోమల నియంత్రణ మరియు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ డ్రైడేను పాటించి ఆరోగ్యవంతమైన జీవితానికి నాంది పలకాలని తాడేపల్లి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ, యూపీహెచ్సీ ప్రధాన వైద్యులు డాక్టర్ మానస్ మంజరి పిలుపునిచ్చారు. దీనివల్ల దోమలు, లార్వాను లేకుండా చేసి విష జ్వరాలు బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. తాడేపల్లి సలాం సెంటర్ ఏరియాలో గల కొన్ని గఅహాలలో వారు డ్రై డే - ఫ్రైడేను పరిశీలించి తగు సూచనలను అందించారు. ముఖ్యంగా నీటి వనరులు తప్పనిసరిగా వారానికి ఒకసారి పూర్తిగా ఖాళీ చేసి ఆరబెట్టిన తర్వాత మీరు మరలా నింపుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటి పరిసరాల్లో ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా అలానే నీటి ద్వారా వ్యాపించే డయేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ సుధీర్ కుమార్,సూపర్వైజర్ శివ శంకర్, హెల్త్ అసిస్టెంట్ జయరాజు, ఎఎన్ఎం శాంతకుమారి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



డ్రైడే.. ఫ్రైడేలో పాల్గొన్న వైద్యాధాకిరులు

అరవిందలో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

అరవింద పాఠశాలలో విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. కొన్ని రోజుల క్రితం విద్యార్థులు తమకు కావలసిన నాయకుడిని శుక్రవారం ఓటింగ్ విధానం ద్వారా ఎన్నుకున్నారు. అదేవిధంగా సహేస్, స్పోర్ట్స్, ఎన్జీసి మొదలైన విభాగాల్లో కూడా తమ తరఫున నాయకులను విద్యార్థులు ఎన్నుకున్నారు. వారందరూ తమ బాధ్యతలను స్వీకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు పాల్గొన్నారు. పాఠశాల నిర్వాహకురాలు బి. ఇంద్రాణి, ఎస్‌పిఎల్‌ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత ప్రిన్సిపల్ సాయి అరవింద్, ఏ ఎస్ పి ఎల్, ఎన్జీసి, స్పోర్ట్స్ మొదలైన వాటిలో ఎన్నికైన అభ్యర్థుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు మాట్లాడుతూ ఎన్నికైన నాయకులను వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. చదువులో బాగా రాణించాలని భవిష్యత్తులో ఎటువంటి ఉన్నత స్థితిలో ఉన్న తమ ఉపాధ్యాయులను మరవకూడదని తమ అనుభవపూర్వకంగా మంచి సందేశాన్ని అందించారు. ఇంద్రాణి మాట్లాడుతూ విద్యార్థి నాయకులు తమ పాఠశాల రాజ్యాంగాన్ని అనుసరించి బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని పదవిని అలంకారప్రాయంగా భావించకూడదని తెలిపారు. ఇన్‌చార్జి సత్యశేఖర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



అరవిందలో జరిగిన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం

ఆర్టీసీ డ్రైవర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఏపీఎస్ ఆర్టీసీ డిపో పరిధిలో డ్రైవర్లగా పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవాలని డిపో మేనేజర్ కె.పిచ్చయ్య శుక్రవారం తెలిపారు. దినసరి వేతనం కింద ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేయుటకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 21 సంవత్సరం నుండి 58 సంవత్సరంలో వారు అర్హులని, హెవీ లైసెన్స్ పొంది 18 నెలలు నిండిన వారు అర్హులు అని తెలిపారు. మెడికల్ టెస్ట్, ట్రైనింగ్ ఇచ్చిన తర్వాత డ్యూటీలకు పంపుతామన్నారు.

కెఎల్‌యులో ఎన్‌సిసి క్యాడెట్లకు సి, బి సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఎన్.సిసి 22ఆంధ్రా బెటాలియన్ కు చెందిన క్యాడెట్లకు సి, బి సర్టిఫికేట్లను శుక్రవారం నాడు అందజేశారు. వర్శిటీ ప్రాంగణంలో ఎన్‌సిసి 22 ఆంధ్రా బెటాలియన్ లెఫ్టినెంట్ వి.మౌనిక అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు కమాండర్లు పాల్గొని క్యాడెట్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఎన్‌సిసి లో పలు రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం ఎన్‌సిసి క్యాడెట్లకు అందజేసే సి, బి సర్టిఫికెట్లు రక్షణ ధళాలు, పోలీసు విభాగం, సిఆర్ పిఎఫ్, బిఎస్ ఎఫ్ వంటి పలు ఉద్యోగాలతో పాటు పలు ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలకు ఎన్‌సిసి వారు ఇచ్చే సి సర్టిఫికేట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ మాట్లాడారు. మొత్తం 89 మంది సర్టిఫికెట్లు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ జె.మహేష్ కుమార్, సుబేదార్ మేజర్ గురుదీప్ కుమార్, వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్.ఎస్.ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, లెఫ్టినెంట్ వి.మౌనిక, ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుభాకర్ రాజు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందజేస్తున్న అధ్యాపకులు



వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

పొలాలను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ లాభసాటిగా అధిక దిగుబడులు పొందుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెదపాలెం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పాటిబండ్ల కృష్ణప్రసాద్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రాలు, దేశీయ ఆవులను పరిశీలించారు. ఆవుల ఆధారంగా సహజంగా తయారవుతున్న సేంద్రీయ ఎరువులు ఉత్పత్తులను పరిశీలించారు. 30 రకాల బహుళ జాతి పచ్చిరొట్ట ఎరువులుగా వాడే పంటలు ఒకేసారి వైవిధ్యంగా సాగుచేసి అర్చన లాగా ఉండే పీఎండీఎస్ క్షేత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కె.రాజకుమారి, దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు, వి.ఎ.ఎ.ప్రజ్ఞాన్ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న బృందం

డాక్టర్ అగర్వాల్ ఐ క్లినిక్ వైద్య శిబిరం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక డాక్టర్ అగర్వాల్స్ ఐ క్లినిక్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం మెప్మా షెడ్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ప్రారంభించారు. చైర్ పర్సన్‌తో పాటు, మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు, ఎంహెచ్‌ఓ ఎం.ఏసు బాబు, మెప్మా, వివిధ విభాగాల సిబ్బంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్, రెవెన్యూ ఆఫీసర్ రాంప్రసాద్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

ప్రజాశక్తి - మంగళగిరి

భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. మంగళగిరి నియోజకవర్గ సిపిఐ 24వ మహాసభ మంగళగిరి పట్టణంలోని మార్కండేయ కళ్యాణ మండపంలో జరిగింది. మహాసభకు అధ్యక్ష వర్గంగా కంచర్ల కాశీయ, ఏ ప్రభాకర్ అధ్యక్ష వహించారు. ముప్పాళ్ల మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవంలో భాగంగా అఖిల భారత స్థాయి నుండి గ్రామస్థాయి వరకు మహాసభలను జరిపిన తర్వాత జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి మహాసభలను నిర్వహిస్తామని అన్నారు. మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, సిపిఐ గుంటూరు నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, మేడ హనుమంతరావు, కోట మాల్యాద్రి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయంలో నూతన నిర్మాణాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రతి సోమవారం పౌర ఫిర్యాదులు, వినతులు ఇచ్చేందుకు వచ్చే వారికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వీలుగా నూతన భవన నిర్మాణానికి జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో శంకుస్థాపన చేశారు. అలాగే మీడియా సమావేశాల నిర్వహణకు మరో భవనం నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ నిధుల ద్వారా రాజధానిలోని ఐనవోలు విట్ కళాశాల వారు సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు. విట్ విద్యా సంస్థల వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.వి.సెల్వం, విట్ ఎపి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర, అదనపు ఎస్‌పి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

7న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల చలో విద్యుత్ సౌధ

ప్రజాశక్తి-గుంటూరు


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 7న ఛలో విద్యుత్ సౌధా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటి యు) సీపీడీసీఎల్ ప్రధాన కార్యదర్శి జి.నాగ రాజు, రాష్ట్ర కోశాధికారి కె. విజయ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో ఛలో విద్యుత్ సౌధ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణలో మధ్య దళారులను తొలగించి, రూ.46వేల వేతనం ఇస్తున్నారని, అదే పనిచేస్తున్నా ఇక్కడ మాత్రం ఇవ్వట్లేదన్నారు. 2022 పిఆర్సీ అరియర్స్ కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రమే నిలుపుదల చేశారన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలపై భారాలు మరింత పెరుగుతాయన్నారు. మరోవైపు మీటర్ రీడర్లు, బిల్ కలెక్షన్ ఏజెంట్లు కూడా ఉపాధి కోల్పోతారన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను అమలుపర్చాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి బి.ముత్యాలరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె.బాషా, మహమ్మద్ అబ్దుల్ చిష్టీ తదితరులు పాల్గొన్నారు.


నిరసనలో పాల్గొన్న ఆర్టీసి ఉద్యోగులు

ఆర్టీసీ స్థలం ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడ పాతబస్టాండ్ గవర్నర్‌పేట డిపో స్థలాన్ని లులు సంస్థకు ఇచ్చే నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ బస్టేషన్‌లో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టివిజి రవిశంకర్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సుందరయ్య మాట్లాడుతూ ఆర్టీసీ స్థలాలు ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం సంస్థ భవిష్యత్తుకు, ప్రజల ప్రయోజనాలకు నష్టదాయకం అన్నారు. గతంలో గన్నవరంలో 36 ఎకరాల స్థలాన్ని ఒక సంస్థకు కట్టబెట్టారని, ఈ విధంగా ఆర్టీసీ విలువైన ఆస్తులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం సరికాదన్నారు. ఆస్తులను ప్రైవేటువారికి కట్టబెడితే ఆర్టీసీ ఉద్యోగులు చూస్తూ ఊరుకోమని అన్నారు. అదేవిధంగా విద్యుత్ బస్సుల నిర్వహణపేరుతో అనేక డిపోలు ప్రైవేటు సంస్థలకు ఇచ్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. విద్యుత్ బస్సులు నిర్వహణ ఆర్టీసీకే ఇవ్వాలని, ఆర్టీసీ ఉద్యోగులనే ఆ బస్సులపై విధుల్లో నియమించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసిలో గత 12 ఏళ్లుగా నియామకాలు లేవని, 7500 ఉద్యోగాలు భర్తీ చేస్తామని గతంలో అసెంబ్లీలో ప్రకటన చేశారని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఆహ్వానిస్తున్నామని, అయితే అమలులో సమస్యలపై ఉద్యోగ సంఘాలతో వెంటనే చర్చించాలని కోరారు. ఈ సమస్యలపై ఆర్టీసిలో అన్ని సంఘాలను కలుపుకుని ఐక్యంగా ఉద్యమిస్తామని చెప్పారు. పెరగనున్న అవసరాలకు అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, విద్యుత్ బస్సులే కాకుండా వేంటనే అందుబాటులోకి వచ్చే విధంగా డీజిల్ బస్సులు కూడా కొనుగోలు చేయాలన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.హరిప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.తొలుత సిఐటియు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు యంవియస్ రామకష్ణ, ఆర్ శ్రీనివాసరావు,టి.ఫణిరాజ్ కుమార్,డిఏవి సుబ్బారావు, యస్.మురళీకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కళ్లం కాలేజీలో డిప్లొమా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు :కళ్లం హరనాథరెడ్డి ఇంజినీరింగ్ కాలేజిలో డిప్లోమా మొదటి సంత్సరం విద్యార్థులకు తరగతులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ డిప్లొమా కోర్సులులో కంప్యూటర్‌సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లలో ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సదస్సులో పాల్గొన్నారు.డైరెక్టర్ ఉమాశంకరరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రవేశం పొందిన ప్రతి విద్యార్థికి విద్యతోపాటు, ఉపాధి కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి మాట్లాడుతూ డిప్లొమా విద్యార్థులకు ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ ప్రపంచంలో విద్యార్థులు సరైన మార్గంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశం ఉందన్నారు. కళాశాల డిప్లొమా విభాగం డీన్ డాక్టర్ వెంకట్రావు, ఉపాధి కల్పన అధికారి డాక్టర్ పి.ఎల్.మాధవరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సదస్సును ప్రారంభిస్తున్న ఉమాశంకర్‌రెడ్డి

పెన్షన్ వ్యాలీడేషన్ చట్టాన్ని రద్దు చేయాలి

కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

నిరసనలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ శాఖల పెన్షనర్లు


ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పెన్షన్ రూల్స్ సవరణ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక లక్ష్మీపురం మదర్ థెరిస్సా విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ నాగేశ్వరరావు, బి.రామారావు (పోస్టల్) మాటాడుతూ పెన్షనర్లకు హాని కలిగించే వ్యాలిడేషన్ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు పిఆర్సి, డి.ఎలు వర్తించకుండా చేసే ఈ చట్టాన్ని పెన్షనర్లందరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గుంటూరు సంఘం ప్రధాన కార్యదర్శి వై.బాబురావు (బిఎస్ఎన్ఎల్) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన పిఎఫ్ఆర్డిఎ బిల్లు పెన్షనర్లకు ఉరితాడు లాంటిదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం పెన్షనర్లకు పూర్తి వ్యతిరేకంగా వుందన్నారు. సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి.వివేకానంద, గద్దె తిలక్ మాట్లాడుతూ పెన్షనర్ల పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెన్షనర్లు దేశ వ్యాప్తంగా జూలై 25 నుండి అక్టోబర్ 11 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. బిఎస్ఎన్ఎల్ పెన్షనర్ల సంఘం కన్వీనర్లు డి. సుబ్బారావు, పి.సాంబశివరావు మాట్లాడుతూ 2026 జనవరి నుంచి 8వ పీఆర్సీ అమలు జరపాల్సి ఉండగా, ఇంత వరకూ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడం అన్యాయం అన్నారు. ఎల్.ఐ.సి పెన్షనర్ల సంఘం నేతలు ఎం.రాజేశ్వరరావు, సి.హెచ్ అన్నామణి మాట్లాడుతూ మే 25న చేసిన చట్టంతో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఎటువంటి ఆర్థిక ప్రయోజనం ఉండదని చెప్పారు.కార్యక్రమంలో నరసరావుపేట పోస్టల్ పెన్షనర్ల సంఘనేత ఎన్.జి. జె.ఘోష్ మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తే ఇదే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తాయని, కావున రాష్ట్ర పెన్షనర్లు కూడా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రంగనాథ్, బ్యాంక్ పెన్షనర్ల సంఘం నాయకులు కె.హరిబాబు, ఎన్.గణేష్, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్‌పిఎల్‌టిఒ ఉచిత ఉపాధ్యాయ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు



శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో కెఎస్ లక్ష్మణరావు

సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్ ఆర్గనైజేషన్ (ఎస్‌పిఎల్‌టిఒ) ఆధ్వర్యంలో ప్రైవేటు ఉపాధ్యాయులకు మనోవిజ్ఞాన నైపుణ్య శిక్షణ ఉచిత తరగతులు శుక్రవారం స్థానిక ఏటి అగ్రహారంలోని జికెఆర్ హైస్కూల్లో ప్రారంభం అయ్యాయి. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఉండవలసిన లక్షణాల గురించి కెఎస్ లక్ష్మణరావు వివరించారు. తరగతిగదిలో విద్యార్థి కేంద్రీకత విద్యాబోధన జరగాలని, ఉపాధ్యాయుడే విద్యార్థికి లక్ష్య నిర్దేశకుడిగా వ్యవహరించాలని అన్నారు. అదేవిధంగా ఎడ్యుకేషనల్ టీచర్ రీసెర్చ్ కౌన్సిలింగ్ సెంటర్ కానూరు విజయవాడ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.రామశేషాద్రిరావు ఉపాధ్యాయుల మనోవిజ్ఞాన నైపుణ్యం కౌన్సిలింగ్ విధానం ద్వారా ఉపాధ్యాయులు తరగతిగదిలో విద్యార్థుల మానసిక స్థితిని గమనించి మసలుకోవాలని సూచించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలన్నారు. జికెఆర్ స్కూల్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఈకార్యక్రమం ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంచటానికి దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌పిఎన్‌టిఒ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి.నాగయ్య, కార్యదర్శి యం.రాకేష్, ఎస్‌పిఎల్‌టిఒ కాలేజీ అధ్యక్షుడు కావూరి గోవిందరాజులు, మరియు జిల్లా రాష్ట్ర స్థాయి సభ్యులు పాల్గొన్నారు.

పిఎఫ్ దరఖాస్తులు జాప్యం చేస్తే ఆందోళన తప్పదు

ప్రజాశక్తి-గుంటూరు


జెడ్పీ సిఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉపాధ్యాయుల పిఎఫ్ దరఖాస్తులు నెలలతరబడి పెండింగ్‌లో ఉంచి జాప్యం చేస్తున్నారని, వారం రోజుల్లో ఈ పద్ధతి మారని పక్షంలో ఆందోళణ చేపడతామని యుటిఎఫ్ నాయకులు అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయులు పిఎఫ్ సమస్యలపై జెడ్పీ సిఇఒ జ్యోతిబసుకు ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్ మాట్లాడుతూ ఎన్నిసార్లు ప్రాతినిధ్యం చేసినా పిఎఫ్ సెక్షన్‌లో అధికారులు, సిబ్బంది తీరు మారట్లేదని, దరఖాస్తులు పరిష్కాంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. పిఎఫ్ లోన్లు, క్లోజర్లు ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల ఖాతాలు అప్ టు డేట్‌గా లేకపోవడం వల్ల రిటైర్డ్ అయ్యేవారు తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. లోను శాంక్షన్ తేది తరువాత నగదు చెల్లింపు నెలలు సంవత్సరాలు జాప్యం జరగటం వలన అప్పై చేసిన ఉపాధ్యాయులు వేలల్లో వడ్డీ నష్టపోతున్నారన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ కారుణ్య నియామకాల కోసం ఏళ్ళ తరబడి అభ్యర్థులు ఎదురు చూస్తున్నారని తక్షణమే కారుణ్య నియామకాలు జరపాలని కోరారు. సమస్యలపై సిఇఒ సానుకూలంగా స్పందిస్తూ వారం రోజుల్లోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిఇఒను కలిసిన వారిలో జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం.గోవిందు, ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

34 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

9 మంది అరెస్టు - వివరాలు వెల్లడించిన ఎస్‌పి సతీష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో చోరీకిగురైన 34 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని 9 మంది నిందితులను అరెస్టు చేసినట్టు జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్ తెలిపారు. వీటి విలువ రూ.25 లక్షలుగా అంచనా వేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాహనదారుల నిర్లక్ష్యం, ఆరుబయట పార్కింగ్ వల్లనే సులభంగా వాహనాలు దొంగిలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఒకే తాళంతో వాహనాలను సులువుగా చోరీకి గురిచేసే సాంకేతికతను కొంత మంది కనుగొన్నారన్నారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఆరుబయట వాహనాలు పార్కింగ్ చేయరాదని, వాహనాలకు హ్యాండిల్ లాక్ తప్పని సరిగా వేసుకోవాలన్నారు. అలాగే జిపిఎస్ సిస్టమ్, వీల్ లాక్ అనుసంధానం చేసుకోవాలన్నారు. గుంటూరు నగరంలోని పట్టాభిపురం, పాత గుంటూరు, నగరంపాలెం, తాడికొండ పోలీసు స్టేషన్ల పరిధిలో జరిగిన దొంగతనాలకు సంబంధించి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితులంతా చిన్న వయస్సు కలిగిన వారేనని, పలువురు మైనర్లు కూడా ఉన్నారన్నారు. నిందితుల్లో గుంటూరు కె.వి.పి.కాలనీకి చెందిన భూపతి జగన్ (16), మడుగుల రవి తేజ (22), శ్రీనివాస రావుపేట వాసి షేక్ నూరుద్దీన్(17), ఎల్ఐసి కాలనీ, స్తంభాల గరువుకు చెందిన అక్కిశెట్టి ఆకాష్ (19), ఉప్పు రాకేష్ (19), గుత్తికొండకు చెందిన షేక్ ఆషీరు (28), చుట్టుగుంట లక్ష్మీనగర్‌కు చెందిన కోన వెంకట గోపి (27), మోతడక వాసి తోకల రాజేష్ (19), బోయపాటి జయసాయి ఉన్నారు. నిందితుల నుంచి వాహనాల కొనుగోలు చేసే వారిని కూడా గుర్తించామన్నారు. వ్యసనాలకు అలవాటు పడిన నిందితులు పార్కింగ్ చేసిన వాహనాలను సులభంగా దొంగతనం చేస్తూంటారు. దొంగతనం చేసిన వాహనాలతో జులాయిగా తిరుగుతూ అప్పుడప్పుడూ పలు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. వాహనాలను స్వాధీనం చేసుకోవడం, నిందితులను అరెస్టుచేయడంలో కీలక భూమిక పోషించిన అధికారులను ఆయన అభినందించారు. డిఎస్‌పిలు శివాజీ రాజు, అబ్దుల్ అజీజ్, అరవింద్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.


స్వాధీనం చేసుకున్న వాహనాలతో ఎస్‌పి తదితరులు